
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 188 | ది. 30-9-2025 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 188 | Date : 30-9-2025 | Tuesday | Pages : 8 | Rs.1/- |


## ఆపరేషన్ సిందూర్ తర్వాత ఆపరేషన్ తిలక్ : ప్రధాని మోదీ

**న్యూ ఢిల్లీ , సెప్టెంబరు 29 (వార్తాప్రభ) :** ఆసియా కప్ 2025 టోర్నీలో భాగంగా పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్లో టీమిండియా విజయం సాధించడంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ సంతోషం వ్యక్తం చేశారు. మైదానంలో భారత ఆటగాళ్ల పోరాటాన్ని కొనియాడుతూ ట్వీట్ చేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఆపరేషన్ తిలక్ అనే అర్థం వచ్చేలా ట్వీట్‌లో పేర్కొన్నారు.'క్రీడా మైదానంలోనూ ఆపరేషన్ సిందూర్.. ఫలితం మాత్రం మారలేదు. భారత్‌దే గెలుపు. మన క్రికెటర్లకు అభినందనలు'అని మోదీ తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.

# ఇంటింటికీ జీఎస్టీ ఫలాలు

- రాష్ట్రమంతటా జీఎస్టీ 2.0 సంస్కరణలపై విస్తృత ప్రచారం
- అక్టోబర్ 19వ తేదీ వరకు వేర్వేరు థీమ్స్‌తో ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణ
- జిల్లా కేంద్రాల్లో దీపావళి సంబరాలు
- జీఎస్టీ ఉత్సవ్‌పై కేబినెట్ సబ్ కమిటీతో భేటీలో సీఎం చంద్రబాబు



**అమరావతి,సెప్టెంబరు 29 (వార్తాప్రభ) :** సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం జీఎస్టీ ప్రయోజనాలను రాష్ట్రంలోని ఇంటింటికీ తీసుకెళ్లేలా కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలను ప్రజలు, వినియోగదారుల్లోకి తీసుకెళ్లేలా విస్తృత ప్రచారం చేసేందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా 65 వేల సమావేశాలు, కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించారు. వచ్చే నెల 19వ తేదీ వరకు వేర్వేరు థీమ్‌లతో ఈ ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేబినెట్ కమిటీకి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. దీనిపై అధికారులు మాట్లాడుతూ...ఇప్పటికే 'ఇంటింటికీ జీఎస్టీ ఫలాలు' థీమ్‌తో నిత్యవసరాలు, ఔషధాలు, స్టేషనరీ, వస్త్రాలు, క్రీడా వస్తువులు, రవాణా, మహిళలు, చిన్నారులకు సంబంధించిన వస్తులపై పన్నులు తగ్గిన అంశాన్ని విస్తృతంగా ప్రచారం నిర్వహించామని, క్షేత్రస్థాయిలో వీటిపై అవగాహన కల్పించామన్నారు.

**థీమ్‌ల వారీగా విస్తృత ప్రచారం..** అన్ని వర్గాలకు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలు తెలిసేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టింది. సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 19వ తేదీ వరకు వ్యవసాయం, ఎంఎస్ఎంఈలు, చేనేత ఉత్పత్తులు, ఆక్వా, విద్యారంగం, బీమా, ఎలక్ట్రానిక్స్, ఈ కామర్స్, భవన నిర్మాణ రంగం, టూరిజం, ఆతిథ్య రంగం, రవాణా, లాజిస్టిక్స్, క్రీడా పరికరాలు, పునరుత్పాదక విద్యుత్, ఆటో మొబైల్స్, తదితర అంశాలపై రంగాల వారీగా ఆయా శాఖలు ప్రచారం చేపట్టాలని సీఎం సూచించారు. రైతులకు అవగాహన కల్పించేలా ట్రాక్టర్ ర్యాలీలు, యంత్రాల ప్రదర్శన చేపట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఆప్కో, లేపాక్షి, ఒక జిల్లా-ఒక ఉత్పత్తి పేరిట మేళాలు, ఎంఎస్ఎంఈ యూనిట్లలో తయారయ్యే ఉత్పత్తులు, దానికి సంబంధించిన పన్నుల తగ్గింపుపై ప్రచారం నిర్వహించేలా చూడాలన్నారు. సెలూన్లు, యోగా సెంటర్లు, జిమ్‌లలో జీఎస్టీల తగ్గింపు వల్ల ధరలు ఎంత వ్యత్యాసం వచ్చిందో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**విద్యార్థుల్లోనూ అవగాహన పెంచేలా కార్యక్రమాలు..** జీఎస్టీ తగ్గింపుతో స్టేషనరీ ఉత్పత్తులపైనా ధరలు గణనీయంగా తగ్గిన అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. వీటిపై అవగాహన కల్పించేలా విద్యార్థులకు వ్యాస రచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలోని 7 వేల ఉన్నత పాఠశాలలు, 4 వేల జూనియర్ కాలేజీల్లో ఈ ప్రచారం నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. అలాగే జీవిత బీమా, ఆరోగ్య బీమాలకు సంబంధించి జీరో జీఎస్టీ విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులకు సంబంధించి ధరలపై అవగాహన కల్పించేందుకు ఉత్పత్తిదారులు, డీలర్లతో జిల్లా, నియోజకవర్గ, మండలాల వారీగా 850కి పైగా చోట్ల కార్యక్రమాలు చేపట్టాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఇ-కామర్స్ రంగానికి సంబంధించి గిగ్ వర్కర్లలో ద్విచక్ర ర్యాలీలు, స్వదేశీ ఉత్పత్తులపై ఎగ్జిబిషన్లు నిర్వహించనున్నారు. భవన నిర్మాణ రంగం, ఆతిధ్య రంగం, రవాణా, లాజిస్టిక్స్ పైనా జిల్లా, నియోజకవర్గాల్లో ఎగ్జిబిషన్లు, ర్యాలీలు చేపట్టేలా ప్రణాళిక చేపట్టారు. ఆటబొమ్మలు, క్రీడా పరికరాలు, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి, ఆటో మొబైల్స్ ధరలకు సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పిచేలా 200పైగా కార్యక్రమాలు చేపట్టనున్నారు.

**జిల్లా స్థాయిలో దీపావళి సంబరాలు..** జీఎస్టీ 2.0 వల్ల కలుగుతున్న లబ్ధిపై ప్రజలకు వివరించేలా వినూత్న రీతిలో కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది. అక్టోబర్ 18వ తేదీతో క్షేత్ర స్థాయిలో ప్రచారాన్ని ముగించి 19వ తేదీన జిల్లా కేంద్రాల్లో షాపింగ్ ఫెస్టివల్, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. అదే రోజున జిల్లా కేంద్రాల్లో దీపావళి సంబరాలు జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

# ప్రతి చెరువు నిండాలి... భూగర్భ జలాలు పెరగాలి

- రాష్ట్రాన్ని కరువు రహితం చేయడమే లక్ష్యం
- జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశం

**అమరావతి,సెప్టెంబరు 29 (వార్తాప్రభ) :** మరో నెల రోజులు మాత్రమే వర్షాలు పడే అవకాశం ఉన్నందున ఈలోపుగానే రాష్ట్రంలోని అన్ని చెరువులను రిజర్వాయర్లతో పాటు నింపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లు, జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. అన్ని చెరువులను అనుసంధానిస్తూ ఈ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. భూగర్భ జలాలు పెరగాలి, కరువు అనేది తలెత్తకూడదని... దీనికి జిల్లా కలెక్టర్లే బాధ్యత తీసుకోవాలని సీఎం చెప్పారు. రాయలసీమ వరకు చూస్తే ఇంకా 9 టీఎంసీల నీటిని చెరువుల్లో నింపాల్సి ఉందన్నారు. ఒక పక్కన కృష్ణా, గోదావరి నుంచి రోజూ వేల క్యూసెక్కుల కొద్దీ వరద జలాలు సముద్రంలో కలుస్తుంటే... మరోవైపు 200 టీఎంసీల నీటిని వినియోగించుకునేందుకు పోరాడాల్సి వస్తోందని... నీటి విలువను గుర్తించి పనిచేయాలన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్లు, జలవనరుల శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గతంలో అన్నాహజారే, రాజేంద్రసింగ్ వంటి వారితో... భూగర్భజలాలు పెంచడానికి, నీటి భద్రతకు ఎన్నో చర్యలు చేపట్టినట్టు ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అన్ని జిల్లాల్లో రిజర్వాయర్లు ఉన్నాయని వాటితో పాటు చిన్నచిన్న చెరువులు నింపడం కూడా ముఖ్యమేనని చెప్పారు. రాష్ట్రంలో 19 లక్షల వరకు వ్యవసాయ పంపుసెట్లు ఉన్నాయని... వాటి ద్వారా లక్షల ఎకరాల్లో సాగు జరుగుతోందని... ఇందుకు భూగర్భ జలాలు పెంచడం తప్పనిసరి అన్నారు.



**గత ఏడాది కన్నా నిండుగా జలాశయాలు..** రాష్ట్రంలో మేజర్, మీడియం రిజర్వాయర్ల సామర్థ్యం 1,106 టీఎంసీలు ఉంటే ప్రస్తుతం 965 టీఎంసీల నీటిని నింపినట్టు... గతేడాది ఇదే సమయానికి 907 టీఎంసీల మేరకు మాత్రమే నీటి నిల్వలు ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. మరో 13 శాతం మేర రిజర్వాయర్లు నింపాల్సి ఉందని వివరించారు. అలాగే రాయలసీమ వరకు చూస్తే మేజర్ రిజర్వాయర్లు 17 శాతం, మీడియం రిజర్వాయర్లు 22 శాతం నిండాల్సి ఉందన్నారు. ఈ సమీక్షకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ పాల్గొన్నారు.

# హైదరాబాద్ క్రికెటర్ తిలక్ వర్మకు ఘన సన్మానం



**హైదరాబాద్,సెప్టెంబరు 29 (వార్తాప్రభ) :** ఆసియా కప్ లో అద్భుత ప్రతిభ కనబరిచి టీమిండియా కు కప్ సాధించడంలో కీలకపాత్ర వహించిన హైదరాబాది క్రికెటర్ తిలక్ వర్మ కు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, ఎండి సోనీ బాలాదేవి లు ఘన స్వాగతం తెలియజేశారు. పాకిస్తాన్ తో నిన్న జరిగిన ఆసియా కప్ ఫైనల్లో అద్భుతమైన ప్రతిభ ప్రదర్శించి హైదరాబాద్ తెలంగాణకే కాదు యావత్ దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిన తిలక్ వర్మను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అభినందించారు. క్లిష్టమైన పరిస్థితుల్లో జట్టును గెలిపించిన విధానం యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చిలకవరం ప్రత్యేకంగా అభినందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి సోనీ బాలాదేవితో పాటు పలువురు క్రీడా శాఖ పోలీస్ శాఖ ప్రోటోకాల్ విభాగం అధికారులు పాల్గొన్నారు

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని దుర్గమ్మను కోరాను : సీఎం చంద్రబాబు



**విజయవాడ,సెప్టెంబరు 29 (వార్తాప్రభ) :** ఇంద్రకీలాద్రిని అభివృద్ధి చేసి భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూలానక్షత్రం సందర్భంగా సోమవారం ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను సీఎం దంపతులు దర్శించుకున్నారు. చంద్రబాబు ఆలయానికి చేరుకోగానే మంత్రులు ఆనం రాంనారాయణ రెడ్డి, కొల్లు రవీంద్ర, ఎంపీ కేశినేని చిన్ని, జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, దేవదాయ శాఖ కమిషనర్, దేవాలయ పాలక మండలి ఛైర్మన్, ఈవో, ఆలయ కమిటీ సభ్యులతో పాటు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబుకు వేద పండితులు పరివట్టం చుట్టారు. ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. దర్శనానంతరం ముఖ్యమంత్రి దంపతులకు వేద పండితులు వేదాశీర్వచనమిచ్చి..తీర్థ ప్రసాదాలు అందించారు. సీఎంకు అమ్మవారి చిత్రపటాన్ని మంత్రి ఆనం అందించారు.

**ప్రజలు ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలి..** దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలకు సేవలందిస్తున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. 'ప్రభుత్వం తరపున దుర్గమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నాను. రాష్ట్ర ప్రజలకు సుఖసంతోషాలు అందించాలని కోరుకున్నాను. దుర్గమ్మ దయతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది.. ప్రాజెక్టులన్నీ జలకళతో ఉన్నాయి. ప్రజలంతా ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలి...రాష్ట్ర సంపద పెరగాలి. నవరాత్రుల సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు దుర్గమ్మను దర్శించుకుంటున్నారు. ఇవాళ ఒక్క రోజే 1.20 లక్షల మంది అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశాం. పవిత్రతను కాపాడుతూ ఎక్కువ మందికి దర్శన భాగ్యం కల్పించేలా ఏర్పాట్లు చేశాం. ప్రసాదంలో నాణ్యత పెంచాం, వీఐపీ దర్శనాలను క్రమబద్ధీకరించాం.


## ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు



పంచాయితీరాజ్ శాఖలో వివిధ కేడర్లలో పనిచేసి నేడు 30-09-2025న డిప్యూటీ ఎంపీడీవోగా పదవి విరమణ చేయుచున్న సందర్భంగా హార్థిక శుభాకాంక్షలు
మీరు ఈ సంస్థలో ఒక భాగమై, మీ జ్ఞానాన్ని, అనుభవాన్ని మాతో కలిసి పంచుకున్నందుకు ధన్యవాదాలు...

శ్రీమతి & శ్రీ కొత్త శ్రీనివాసరావు - సరోజ గార్లు
డిప్యూటీ ఎంపీడీవో
జి. కొండూరు మండలం, ఎన్.టి.ఆర్ జిల్లా

జి. కొండూరు మండల గ్రామ పంచాయితీ కార్యదర్శుల సంఘం
ఎన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్



ఏటుకూరి బసవలింగేశ్వరరావు
పంచాయితీ కార్యదర్శుల సంఘం, జిల్లా కార్యదర్శి
జి. కొండూరు గ్రామ పంచాయితీ కార్యదర్శి, & చెవుటూరు

### జి. కొండూరు మండల కార్యదర్శుల సంఘం

| | | |
|---|---|---|
| భూక్యా మురళి<br>కుంటముక్కల, వెల్లటూరు, వెలగలేరు పంచాయితీలు | యం. శ్రీనివాసరావు<br>కందులపాడు, గ్రేడ్ - II | యం. సరోజభాయి<br>కవులూరు, గ్రేడ్ - I |
| ఐ. రామచంద్రరావు<br>కట్టుబడిపాలెం, గ్రేడ్ - I | యం. ఝాన్సీరాణి<br>సి.హెచ్. మాధవరం, గ్రేడ్ - I | యం. శ్రీనివాసరావు<br>హెచ్. ముత్యాలంపాడు, గ్రేడ్ - II |
| సిహెచ్. శ్రీనివాసరావు<br>కోడూరు, మునపాడు, గ్రేడ్ - II | కొమరగిరి పులి గంగాధరరావు<br>గడ్డమణుగు, గ్రేడ్ - V | ఎల్. హరికృష్ణ<br>గంగినేని పాలెం, సున్నంపాడు, గ్రేడ్ - V |
| లవంగి మనోజ్‌కుమార్<br>దుగ్గిరాలుపాడు, తెల్లదేవరప్పాడు, గ్రేడ్ - V | టి. నారాయణరావు<br>పినపాక, గ్రేడ్ - V | కంఠమనేని ప్రశాంత్<br>గుర్రాజు పాలెం, గ్రేడ్ - V |
| ఉయ్యాల రాజా<br>వెంకటాపురం, గ్రేడ్ - V | ఆర్. నళిని దేవి సూరిశెట్టి<br>చిన నందిగామ, గ్రేడ్ - V | జి. శ్యామ్ సుందర్<br>ఆత్కూరు, గ్రేడ్ - V |


మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

హెచ్.ఎమ్.ఓ.పి.55/2024

బిట్వీన్ :

సనకా రామాంజనేయులు ...పిటీషనర్

మరియు

1. సనకా (పెద్దింటి) రమ్యశ్రీకృష్ణ ... రెస్పాండెంట్

TO.,

రెస్పాండెంట్ అడ్రస్ :

సనకా రమ్యశ్రీకృష్ణ, భర్త : రామాంజనేయులు, తండ్రి : (లేటు) పెద్దింటి దుర్గారావు, డోర్ నెం. 3-12-3, నూలకపేట, శ్రీదుర్గాకాలనీ, గుంటూరు.

పై నెంబరు హెచ్.ఎమ్.ఓ.పి. 55/2024 లో రెస్పాండెంట్ అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది. 07-10-2025న వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10.30 ని. లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంధములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియచేయడమైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

**వాయిదా తేది: 07-10-2025**

**శ్రీ వై.వి. నాగభూషణరావు**
**బి. కరుణ**
పిటీషనర్ తరపున న్యాయవాదులు
మచిలీపట్నం.
సెల్ : 9866635657
29-09-2025

## దేవదాయ ధర్మదాయ శాఖ

**శ్రీ అహింసా సాంప్రదాయ సేవా హాస్పటల్, మెయిన్ రోడ్, గుడివాడ**

### షాపు టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన

దేవదాయ ధర్మదాయశాఖ, కృష్ణాజిల్లా, గుడివాడ పట్టణం మెయిన్‌రోడ్ లో గల శ్రీ అహింసా సాంప్రదాయ సేవా హాస్పటల్ నకు చెందిన ఈ దిగువ షేడ్యూల్ నందు గల షాపు అద్దె లైసెన్స్ హక్కునకు స్వాధీన పరచిన కాలం నుండి 3 సంవత్సరములు కాలపరిమితికి గాను ది. 06-10-2025 సోమవారం ఉదయం 10 గంటలకు సదరు సంస్థ కార్యాలయము వద్ద కార్యనిర్వహణధికారి వారిచే లీజుకు బహిరంగ వేలంపాట నిర్వహించబడును. కావున ఆసక్తిగల వారు ఈ వేలం పాటలో పాల్గొనవచ్చును.

| వ.నెం. | షాపు నెం. | విస్తీర్ణం | షాపు కు ధరవత్తు | హామి |
|---|---|---|---|---|
| 1. | 9/46 | 12×10 | 25,000/- | హెచ్చు పాటదారుడు పాట అయిన అనంతరం 6 నెలల అద్దెను అడ్వాన్స్ గా చెల్లించవలెను. రూ. 1,00000/- విలువ గల ఆస్థిని హామిగా ఇవ్వవలెను. |

**ముఖ్యమైన షరతులు**

1. హెచ్చుపాటదారుడు స్వయముగా వ్యాపారం చేసుకొనవలను. ఎవరికి సబ్‌లీజు గాని, వెరొకరికి బదలాయించుట గాని చేయరాదు.
2. హెచ్చుపాటదారుడు షాపునందు చట్టవ్యతిరేకమైన మత్తు పదార్థములు గాని పానీయములు గాని విక్రయించరాదు. మరియు మతపరమైన కార్యక్రమములు చేయరాదు.
3. సదరు బహిరంగవేలంపాటకు ముందుగా ప్రతి పాటదారుడు షాపును వివరముగా చూసుకొని పాల్గొనవలయును. తదుపరి ఎటువంటి తగాదాలు చేయరాదు.
4. ఇతర వివరములకు సత్రం ఆఫీసు పనిచేయు దినములలో సంప్రదించవలెను.

ఇట్లు :
**వి. సుధాకర్,**
కార్యనిర్వహణాధికారి

గుడివాడ
ది. 26-09-2025

**IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION) : VIJAYAWADA**

**I.P. No. 15/2025**

Between :-
Seshamsetti Venkateswara Rao ... Petitioner
And
Maruga Rambabu And Others ... Respondents

**NOTICE**

To
1. Maruga Rambabu, Main Road, Peda Vadlapudi - 522 302 Mangalagiri Mandal, Guntur Dist.,
3. Palle Nageswara Rao, S/o. Durga Rao, Main Road, Sitanagaram, Tadepalli - 522 501 Mangalagiri Mandal, Guntur Dist.,

Please take notice that the Petitioner was filed above Original Petition against Both of You and Others and the same stands posted to 06-10-2025 for appearance on that Day at 10-30 A.M., either to Person or through an Advocate failing which the matter will be heard and determined in Your absence.

(By Order of this Hon'ble Court)
**Akula Sandhya**
**P.L. Prabhakar**
Advocates for Petitioner
Vijayawada.
Cell No. 9441239699
29-9-2025

# అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి.

**దుర్గామాతకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ప్రత్యేక పూజలు**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ ఎన్టీఆర్ నగర్ లో ఏర్పాటు చేసిన దుర్గామాత నవరాత్రి వేడుకల కార్యక్రమానికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....శక్తి ఆరాధన ద్వారా భయం తొలగుతుంది.. అమ్మవారి ఆరాధనతో ధైర్యం పెరుగుతుందన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో.. ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో బతుకమ్మ, దసరా పండుగలు నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ గర్, తాజ్ నగర్, సోఫా కాలనీ సొసైటీ మాజీ అధ్యక్షులు విఠల్, సీనియర్ నాయకులు సుమన్, విజయ్, మధు, సాయి, త్రినాథ్, శివ, ఈశ్వర్, దినేష్, మహిపాల్ రెడ్డి, కృష్ణ, చౌదరి, సంతోష్, రాములు నాయక్, భక్తులు స్థానిక నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మట్టితో చేసిన దుర్గమ్మ తల్లిని దర్శించుకోవడం సంతోషంగా ఉంది

**కార్పొరేటర్ బొంతు శ్రీదేవి**



**హైదరాబాద్, సెప్టెంబర్ 29: (వార్తా ప్రభ ప్రతినిధి):** జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని యూసఫ్ గూడా డివిజన్, వెంకటగిరి స్రవంతి నగర్ లో వీరసవర్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టితో చేసిన దుర్గామాత మండపం లో పూజ కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్ నగర మాజీ మేయర్ సతీమణి మరియు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు శ్రీదేవి ని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ మట్టితో చేసిన అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని కమిటీ సభ్యులను అభినందించడం జరిగింది.

## దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి నేత



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29, (వార్తాప్రభ) :** దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ 125 గాజులరామారం డివిజన్ పరిధి చంద్రగిరి నగర్ లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం లో సోమవారం బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం 129 సూరారం డివిజన్ పరిధి సంజయ్ గాంధీ నగర్ లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో అమ్మవారిని దర్శించ్నున్నారు. ఈ కార్యక్రమం లో 125 డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, నార్లకాంటి ప్రతాప్, సందీప్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, నాగ శ్రీనివాస్ రెడ్డి, కూన మహేష్ గౌడ్, శ్రవణ్, శివ, హేమంత్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు పలు వినతులు, ఆహ్వానాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ ప్రజలు శక్తి స్వరూపిణి అయిన గౌరమ్మగా తయారుచేసి ప్రకృతితో మమేకమై పూలరూపంలో అమ్మవారిని కొలుస్తూ అమ్మవారిని కొలిచే తెలంగాణ ప్రజల నిజమైన పండుగ సద్దుల బతుకమ్మ వేడుక అని, ఈ సందర్భంగా మహిళలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. అనంతరంనియోజకవర్గానికి పలువురు ప్రజలు పలు ఆహ్వానాలు, వినతులు అందజేశారు.



# అగర్వాల్ సమాజ్ దివాళీ మిలన్ అన్నకూట్ నిర్వహించండి

● తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా





**హైదరాబాద్ సెప్టెంబర్ 29: (వార్తా ప్రభ ప్రతినిధి)** దివాళీ సందర్భంగా అన్ని శాఖలు దివాళీ మిలన్ అన్నకూట్ కార్యక్రమం నిర్వహించాలని అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా సూచించారు. జోన్ల వారీగా నిర్వహిస్తే అనేక శాఖలు కలసి సమావేశమవుతాయని, సమాజ్ అధికారులు కూడా పాల్గొనాలని కోరారు. అగర్వాల్ సమాజ్ తెలంగాణ తృతీయ అత్యవసర ప్రత్యేక సాధారణ సభ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా అధ్యక్షతన సోమవారం జరిగింది. అగ్రసేన్ జయంతి సందర్భంగా నిర్వహించిన అన్ని కార్యక్రమాల గురించి ఈ సమావేశంలో చర్చించారు. సికింద్రాబాద్‌లోని క్లాసిక్ గార్డెన్స్ లో మహిళా ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించినందుకు ఋతు అగర్వాల్, ఆమె బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రెండు సంవత్సరాల్లో సభ్యుల సంఖ్య పెంచడం, ప్రివిలేజ్ కార్డ్ ప్రధాన ప్రాజెక్టులు అవుతాయని చెప్పారు. అన్ని శాఖలు దీనికి సహకరించాలని అభ్యర్థించారు. ఎవరికైనా సూచనలు లేదా ఫిర్యాదులు ఉంటే కార్యాలయంలో కానీ, ఇమెయిల్ ద్వారా తెలిపితే వెంటనే వాటిపై చర్య తీసుకుంటామన్నారు. మొదట మహారాజా శ్రీ అగ్రసేన్ పూజతో సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశం లో అగర్వాల్ సమాజ్ గౌరవ కార్యదర్శి వికాస్ కుమార్ కేశన్, ముఖుంద్ లాల్ అగర్వాల్ , శ్యామ్ సుందర్ అగర్వాల్ , రమేశ్ అగర్వాల్ , మహేష్ నరేతా, అడ్వకేట్ సురేష్ అగర్వాల్ , జయ్ కుమార్ అగ్రవాల్, సంజయ్ అగర్వాల్, పీయూష్ అగర్వాల్ , సుభాష్ గార్గ్, దౌలత్ నర్సింహ్‌పురియా, దినేష్ నర్సింహ్‌పురియా, అశోక్ బన్సాల్, లక్ష్మీనారాయణ అగర్వాల్ , అమిత్ అగర్వాల్, నవీన్ కుమార్ అగర్వాల్ , సర్లా షా, రాజేష్ గోయల్ తదితరులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. మురళీనగర్ శాఖ ఆధ్వర్యంలో విజయవంతమైన జయంతి నిర్వహణకు తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తాని సన్మానించారు. క్రీడా కమిటీ ఛైర్మన్ రమేశ్ అగ్రవాల్ అగర్వాల్ వారి బృందం, అలాగే అగర్వాల్ సమాజ్ మానసరోవర్ సికింద్రాబాద్ శాఖ ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ స్టేడియంలో బ్యాడ్మింటన్ పోటీలను, అగర్వాల్ సమాజ్ బ్యాంక్వెట్ హాల్‌లో చెస్, క్యారమ్ పోటీలు నిర్వహించగా సమాజంలోని ప్రతి వర్గానికి చెందిన సభ్యులు పాల్గొన్నారని, విజయవంతమైన కార్యక్రమానికి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా ఈ సంవత్సరం 5149 వి మహారాజా అగ్రసేన్ జయంతి మహోత్సవాన్ని భవ్యంగా విజయవంతం చేసినందుకు అన్ని శాఖల పదవాధికారులు, కేంద్ర కమిటీ సభ్యులు, నిర్వాహక మండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జయంతి ప్రధాన కార్యక్రమంలో డాక్టర్ కుమార్ విశ్వాస్ కవిసమ్మేళనం, దాండియా విజయవంతంగా నిర్వహించారని, అందులో సమాజ్ సభ్యులందరూ ఆనందంగా పాల్గొన్నారని తెలిపారు.

# యాదవ సామాజిక వర్గానికి తలమానికం గుర్రం జాషువా

***అఖిల భారత యాదవ మహా సంఘం నేత మద్దుల వెంకట కోటయ్య యాదవ్.***



**చిలకలూరిపేట, సెప్టెంబర్ 29: (వార్తా ప్రభ ప్రతినిధి)** అభినవ కవి నవయుగం రచయిత శ్రీ గుర్రం జాషువా యాదవ సామాజిక వర్గానికి తలమానికమని అఖిలభారత యాదవ మహా సంఘం జాతీయ సెక్రెటరీ జనరల్ మద్దుల వెంకట కోటయ్య యాదవ్ అన్నారు. ఆదివారం చిలకలూరిపేట లోని గ్రంథాలయ ఆవరణలో గుర్రం జాషువా యాదవ్ జయంతి కార్యక్రమాన్ని వివిధ బీసీ సంఘాల ప్రతినిదుల తో కలిసి నిర్వహించారు. అనేకమైనటువంటి ప్రచురణలు జాషువా కలం నుంచి వెలువడిన అనంతరం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జాషువా అభిమానులు వారి యొక్క విగ్రహాలను ఏర్పాటు చేయడం ఎంతో గొప్పదని మాదిగ సామాజిక వర్గానికి చేసినటువంటి మహిళను వివాహం చేసుకొని శతాబ్దంలాడే నూతన వరవడికి సమసమాజ నిర్మాణానికి పాటుపడినటువంటి వ్యక్తిగా వారిని చూడవలసి ఉంటుందని మద్దుల వెంకట కోటయ్య యాదవ్ అన్నారు..అణగారిన వర్గాల యొక్క ఆలోచన విధానంలో ఉన్నటువంటి వెనుకబాటుతనాన్ని రూపుమాపి ప్రశ్నించే తత్వాన్ని వారి వారి మనసుల్లో చూపించినటువంటి మహానుభావుడు మహనీయుడు జాషువా అని కొనియాడారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్నటువంటి అనేక ప్రాంతాల్లో గుర్రం జాషువా అభిమానులు వారి యొక్క జయంతి కార్యక్రమాలను వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించడం సుమారు శతాబ్ద కాలం గడిచినప్పటికీ వారిని మరువకుండా ఈ సమాజం ఇటువంటి కార్యక్రమాల ద్వారా మరణం చేసుకోవడం చాలా గొప్ప విషయమని మద్దుల వెంకట కోటయ్య ప్రకటించారు..

# "మై కార్స్" ఎన్. ఎస్. ఎంటర్ ప్రైజెస్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నిజాంపేట్, సెప్టెంబర్ 29, (వార్తాప్రభ) :** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి ప్రగతీ నగర్ కాకతీయ హిల్స్ చౌరస్తా లో సాయి కుమార్ కొణతం, నవీన్ గుంటుపల్లి ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మై కార్జ కార్ డిటైలింగ్ స్టోర్ ను సోమవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పెరుగుతున్న వాహనాలకు అనుగుణంగా వాహనదారులకు విశేషమైన సేవలను అందిస్తూ మై కార్జ్ మంచి ఆదరణ, పేరును సంపాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు అజయ్ చౌదరి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాంబశివ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు స్టాలిన్ రెడ్డి, జశ్వంత్, బిక్షపతి, చంద్రయ్య, రాం నర్సయ్య, కురుమూర్తి, ఆంజనేయులు, నర్సింగ్ రావు, స్వామి, మహిళా నాయకురాలు లలితా రెడ్డి, కృష్ణ మంజరి తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామం లో సందర్శకులను ఆకర్షించిన బతకమ్మ, దసరా సెలబ్రేషన్స్.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 (వార్తాప్రభ):** మాదాపూర్ లోని శిల్పారామం లో నవరాత్రి, బతుకమ్మ %డ% దసరా సెలెబ్రేషన్స్ అండ్ సారీస్ అఫ్ ఇండియా మేళ ను నిర్వహిస్తున్నారు. డెవలప్మెంట్ అఫ్ కమీషనర్ హ్యాండ్లూమ్స్, గవర్నమెంట్ అఫ్ ఇండియా మరియు వీవెర్స్ సర్వీస్ సెంటర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యం లో దాదాపుగా వంద చేనేత స్టాల్స్ ఏర్పాటుచేయడం జరిగాయి. బనారస్, చెందేరి, కోట, గుజరాతీ, ఉప్పాడ, బనారస్, కాశ్మీరీ, మొదలైన చీరలు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మ ను పేర్చి సందర్శకులతో కలిసి ఆడుకున్నారు. సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా బెంగళూరు నుండి విచ్చేసిన వైష్ణవి నాట్యశాల గురువు మిథున్ శ్యామ్ మరియు దీపక్ శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో గజవదాన బేడువే, అఖిలాండేశ్వరి, రంజని మాల, అమ్మ ఆనంద దాయిని, అయిగిరినందిని, అష్టలక్ష్మి మొదలైన అంశాలను అనన్య, లక్షిత, నమ్రత, ప్రిష్ణ, పర్ణిక, పూర్వీక, శాన్వి, స్పతిక, శ్రీజ, తపస్య, సహన మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. రేపటినుండి సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నాగపూర్ వారు శ్పాన్సార్ చేసిన తెలంగాణ, మహారాష్ట్ర, జమ్మూ, పంజాబ్, చత్తీస్గర్ద్, మధ్య ప్రదేశ్ రాష్ట్రాల జానపద నృత్యాలు ఏర్పాటుచేయడం జరిగాయి.

# దసరా, దీపావళి, సంక్రాంతి ఆఫర్స్

***అనన్య స్విహింగ్ మిషన్, కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ మిషిన్ ఎండి డా. బార్ల చలం వెల్లడి***



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 29(వార్తా ప్రభ):** కూకట్ పల్లి లోని అనన్య స్విహింగ్ మిషన్, కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ మిషిన్ 25 సంవత్సరాలు గడిచిన సందర్భంగా ప్రతి కస్టమర్ కి లక్కీ డ్రా ఉంటుందని కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ మిషిన్ ఎండి డా. బార్ల చలం అన్నారు. కూకట్ పల్లి లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు ఆయన మాట్లాడుతూ మా దగ్గర బ్రదర్, సింగర్, ఉష, సౌత్ ఇండియా మొత్తం బ్రాంచీలు ఉన్నాయి అని అన్నారు. అలాగే దసరా, దీపావళి, సంక్రాంతి కి కొన్న వాళ్ళకి 50000 వేలు మెటీరియల్ ఉచితంగా ఇస్తున్నమానరు..... ఇక్కడ మెషిన్ కొనుకునే వారు ఒకసారి కాకుండా ఈ.ఏం.ఐ పద్ధతి లో మీరు అమౌంట్ కట్టుకోవచ్చు అన్నారు.




వార్తా ప్రభ
హైదరాబాద్

## 303 ర్యాంకు సాధించిన దారావత్ సబితా నాయక్ ను సన్మానించిన ముప్పు శ్రీనివాసరెడ్డి.



**జవహర్ నగర్, సెప్టెంబర్ 29:(వార్తా ప్రభ)** నాగార్జున నగర్ కాలనీలో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన ధరావత్ హరి నాయక్ మూడో సంతానం ధరావత్ సబితా నాయక్, నాగారం మున్సిపాలిటీ 13వ వార్డు ఆఫీసర్ గా విధులు నిర్వహించుకుంటూ కష్టపడి చదివి గ్రూప్ వన్ ఎగ్జామ్ లో 303 వ ర్యాంకు సాధించి డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించబోతున్న సందర్భంగా నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ నిజ నిజాలు తెలుసుకొని మాట్లాడాలని లేనిపోని అబాండాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన చేస్తే సహించేది లేదని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డి దశరథ్ నాయక్, పి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్. నర్సింగ్ రావు, బద్దం ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలి.

**మహంకాళి అమ్మవారికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రత్యేక పూజలు**






**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 (వార్తాప్రభ):** పటాన్ చెరువు లోని శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో దసరా పండుగ సందర్భంగా పటాన్ చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. అనంతరం శేరిలింగంపల్లి డివిజన్ లోని పాపిరెడ్డి నగర్ లో ఉత్సవ కమిటీ వారు ప్రతిష్ఠించిన దేవి అమ్మవారిని దర్శించుకుని అన్నసమారాధనలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు శ్రీ సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారని అన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, మాజీ కార్పొరేటర్ సపన్న దేవ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, లింగ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ రాంబాబు, రమేష్, రవీంద్ర చారీ, రాజు, అజ్జు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో శేరిలింగంపల్లి ప్రజలు సంతోషంగా ఉండాలి

**శాసనసభ్యులు అరికెపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 (వార్తాప్రభ):** మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీ లో గల ప్రజయ్ మెగా పోలీస్ అపార్ట్మెంట్స్ మరియు ఆదిత్య ఫార్చూన్ హైట్స్ అపార్ట్మెంట్స్ లో దసరా పర్వదినం పురస్కరించుకుని శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జరిగిన పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు చేసిన పిఏసీ ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసీ ఛైర్మన్ గాంధీ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవలని, అమ్మవారి ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతి సౌభాగ్యలతో జీవించాలని పిఏసీ ఛైర్మన్ గాంధీ ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## పవన్ ప్లాన్ బీ రెడీ చేసుకున్నారా ?

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇక రాజకీయాల మీదనే ఫుల్ ఫోకస్ పెడతారు అని అంటున్నారు. ఆయన కమిట్ అయిన సినిమాలు వరసగా పూర్తి చేశారు. ఒక్క సినిమా బాలెన్స్ అయితే ఉంది, అది కూడా ఫినిష్ చేసి 2025 క్యాలడర్ ఇయర్ ని ముగించాలని ఆయన చూస్తున్నారు అని ప్రచారం సాగుతోంది. మరో మూడు నెలలలో కొత్త ఏడాది 2026 రానుంది. కొత్త ఎపుడూ అందరికీ ఆశలనే ఇస్తుంది. ఎవరి ప్లాన్స్ వారు రూపొందించుకుంటారు వైసీపీ కూడా కొత్త ఏడాదిలో ఫుల్ యాక్టివ్ కావాలని నిర్ణయించుకుంది. ఇక జనసేన కూడా 2026 లోనే తన యాక్షన్ ప్లాన్ ని రెడీ చేసుకుంది అని అంటున్నారు.పవన్ కళ్యాణ్ ఏపీలో ఎన్నికల అనంతరం ఉప ముఖ్యమంత్రిగా ఫుల్ బిజీ అయ్యారు. ఇక ఈ మధ్యలో తన సినిమాలు కొన్ని చేశారు. అలా తొలి రెండేళ్ళూ జరిగిపోయాయి. ఇపుడు ఆయన జనంలోకి పెద్ద ఎత్తున రావాలని చూస్తున్నారు అని అంటున్నారు. దానికి ముహూర్తంగా 2026 ని పెట్టుకున్నారు అని చెబుతున్నారు. ఆ ఏడాది కాల్షీట్లు మొత్తం పాలిటిక్స్ కే అని చెబుతున్నారు. పవన్ డైరీలో ఆ ఏడాది మొత్తం రోజులు అన్నీ ఫుల్ గా రాజకీయాలకే అని అంటున్నారు జనంలోకి రావడం వారితో మమేకం కావడం అధికార స్థాయిలో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడం వంటివి పవన్ చేస్తారు అని అంటున్నారు.మరో వైపు చూస్తే పవన్ డిప్యూటీ సీఎం అయ్యాక పెద్దగా ఢిల్లీ వెళ్ళింది లేదు. బీజేపీ పెద్దలతో ఆయనకు మంచి రిలేషన్స్ ఉన్నాయి. కానీ ఆయన ఢిల్లీ టూర్లు అయితే వేయలేదు. కానీ 2026 లో అలా కాదని అంటున్నారు. పవన్ ఢిల్లీకి ఇక మీదట అవసరం అనుకున్నపుడల్లా వెళ్తారు అని అంటున్నారు. ఏపీకి సంబంధించిన అంశాల మీద కేంద్ర పెద్దలతో చర్చించి ఏపీకి నిధులు తీసుకుని వచ్చే కార్యక్రమాలు అభివృద్ధి పనుల మీద ఫోకస్ పెడతారు అని అంటున్నారు. అంతే కాదు కేంద్ర పెద్దలతో సాన్నిహిత్యాన్ని కూడా ఆయన మరింతగా పెంచుకుంటారు అని చెబుతున్నారు. తద్వారా కేంద్ర బీజేపీకి ఏపీలో నమ్మకమైన మిత్రపక్షంగా జనసేన ఉంది అన్నది మరింతగా ఫోకస్డ్ గా జనంలోకి వెళ్ళేలా చూసుకుంటారు అని అంటున్నారుఏపీలో చూస్తే రాజకీయం పూర్తిగా కూటమికి అనుకూలంగా ఉందనే పవన్ భావిస్తున్నారు అని అంటున్నారు. వైసీపీని మరోసారి అధికారంలోకి రానీయమని ధీమా కూడా ఆయనకు ఉంది అని చెబుతున్నారు. అందుకే పదే పదే మరో పదిహేనేళ్ళ పాటు మేమే అధికారంలో ఉంటామని గట్టిగా చెబుతున్నారు అని అంటున్నారు. అయితే రాజకీయం ఎపుడూ ఒకేలా ఉండదు కాబట్టి అనుకోని పరిస్థితులు ఎదురైనా వైసీపీ ఏమైనా బలపడితే మాత్రం ప్లాన్ బీ కూడా పవన్ రెడీ చేసుకుంటారు అని అంటున్నారు. ప్లాన్ బీ ద్వారా వైసీపీని దెబ్బ తీసేందుకు చూస్తారు అని అంటున్నారు.

## కుండల మార్కెట్ శ్రీ గంగానమ్మ గుడిలో ప్రత్యేక పూజలు

### సరస్వతీ దేవి గా దర్శనమిచ్చిన అమ్మవారు
### దేశ రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి-మాజీ దేవాదాయ శాఖ మంత్రి వెలంపల్లి





విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)దేశ, రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వెదుకొన్నట్టు రాష్ట్ర దేవాదాయ శాఖ మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మూలా నక్షత్రం సందర్భంగా ఆయన చిట్టినగర్ కుండల మార్కెట్ ప్రాంగణంలో ఉన్న శ్రీశ్రీశ్రీ గంగా–దుర్గా–మారెమ్మ విశ్వేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన ఆయన ప్రత్యక్ష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పై విధంగా ఆకాంక్షించారు. కాగా సోమవారం అమ్మవారు సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీదేవి ఉపాసకురాలు తమ్మిన రవీనా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ దసరా ఉత్సవాల్లో నిత్యం వేలాదిమంది భక్తులు అమ్మవారి దర్శనానికి బారులు తీరుతున్నారు. ప్రతి ఉదయం అమ్మవారి సన్నిధిలో సామూహిక కుంకుమార్చన నిర్వహిస్తున్నారు. సాయంత్రం అమ్మవారి నగరోత్సవం.(సంబరాలు) నిర్వహిస్తున్నారు.

## శ్రీ కాళరాత్రి దేవీ గా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ దేవీ కరుమారి అమ్మన్ అమ్మవారు



విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)శ్రీ దసరా శరన్నవరాత్రి మహోత్సవం-2025 లో భాగంగా సోమవారం మూలా నక్షత్రం సందర్భంగా సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పక్కనున్న శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో అమ్మవారు కాళరాత్రి దేవీ అలంకారంలో భక్తులకు ద ర్శ న మి ం చ్చా ర ం . ఇదిలావుండగా అమ్మవారు ఆదివారం, సోమవారం రెండు రోజులూ కళరాత్రి దేవీ గానే అమ్మవారి ని అలంకరించారు. సోమవారం ఎనిమిదోవ రోజు అవతారం శ్రీ కాళరాత్రి దేవి ని ధ్యానమ్ ఏకవేణీ జపాకర్ణపూర నగ్నా ఖరాస్థితా లంబోష్ఠీ కర్ణికాకర్ణీ తైలాభ్యక్త శరీరిణీ?వామపాదోల్లసల్లోహలతాకంటకభూషణా వర్ధన్మూర్ధధ్వజా కృష్ణా కాలరాత్రిర్భయంకరీ అంటూ ధ్యానించి పూజలు నిర్వహించారు. భక్తులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం అమ్మవారి అన్న ప్రసాదం వడ్డించారు. ప్రతిరోజూ సాయంత్రం అమ్మవారి నగరోత్సవం నిర్వహిస్తుండగా అమ్మవారి జపంతో పురవీధులు మార్మోగాయి.

# వరల్డ్ హార్ట్ డే సందర్భంగా శ్రీ భవాని హాస్పిటల్ ఆధ్వర్యంలో 3కె వాక్






విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 29: (వార్తా ప్రభ ప్రతినిధి) వరల్డ్ హార్ట్ డే సందర్భంగా భవానిపురం లోని శ్రీ భవాని హాస్పిటల్ ఆధ్వర్యంలో స్వాతి సెంటర్ నుంచి గొల్లపూడి వన్ సెంటర్ వరకు త్రీ కే వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా భవాని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వెనిగళ్ళ చంద్రశేఖర్ మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లు కారణంగా గుండె జబ్బుల ముప్పు పెరిగిందని అన్నారు. ప్రతివారు తమ గుండె సంరక్షణ పట్ల జాగ్రత్తలు వహించాలని అన్నారు. ప్రతిరోజు ఉదయం ఒక గంట సేపు వాకింగ్ గాని, జిమ్ గానీ, యోగా గాని చేయడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని అన్నారు.అలాగే మద్యపానం, సిగరెట్స్, గుట్కాలు తదితర దురలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. తమ శ్రీ భవాని హాస్పిటల్ లో అందరికీ అందుబాటులో ఉండేలా వైద్య సేవలను అందిస్తున్నట్లు డాక్టర్ చంద్రశేఖర్ వివరించారు. శ్రీ భవాని హాస్పిటల్స్ కార్డియాలజిస్ట్ డాక్టర్ వి. పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక జీవన విధానంలో ప్రజలు ఎంతో కీలకమైన తమ గుండె సంరక్షణ పట్ల తగిన జాగ్రత్తలు వహించాలని సూచించారు. ప్రతిరోజు ఒక గంట ఉదయపు నడక అనేది ఆరోగ్యానికి చాలా మంచిదని అన్నారు. అలాగే గుండె ఆరోగ్యానికి ఉపకరించే ఆహారాన్ని తీసుకోవాలని వాల్నట్స్ తదితర మంచి ఆహారాన్ని తీసుకోవడం ద్వారా గుండె పనితీరు బాగుంటుందని అన్నారు. 50 ఏళ్లు దాటిన వారు ప్రతి ఒక్కరు తమ బిపి, షుగర్ల విషయమై జాగ్రత్త వహించాలని, ఉప్పు వాడగానే తగ్గించాలని అన్నారు. 80 శాతం వ్యాధులు మనం నివారించుకునే స్థాయిలోనే ఉంటాయని, అందుకని అవి రాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. శ్రీభవాని హాస్పిటల్ జనరల్ మెడిసిన్ ఎండి డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతినిత్యం నడక ,వ్యాయామం, యోగ వంటి వాటిని పాటిస్తే అనేక రకాల వ్యాధులు రాకుండా జాగ్రత్త వహించినట్లు అవుతుందని వివరించారు. రోటరీ క్లబ్ ఆఫ్ గొల్లపూడి సెక్రటరీ వెంకట్ మాట్లాడుతూ మంచి అలవాట్లను పాటించడం ద్వారా అనేక రకాలు జబ్బులకు దూరంగా ఉండవచ్చని అన్నారు. శ్రీ భవాని హాస్పిటల్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ పశ్చిమ లో పలు దేవతా మూర్తుల ను దర్శించుకున్న మాజీ మంత్రి వెలంపల్లి







విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడ పశ్చిమ మరియు పరిసర ప్రాంతాలలోని పలు దేవాలయాలలో మరియు పందిర్లలో శ్రీ దేవి నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన మహోత్సవాలలో పాల్గొని జగన్మాత దుర్గమ్మ జన్మనక్షత్రం మూలా నక్షత్రం రోజున శ్రీ సరస్వతి దేవిగా దర్సనమిచ్చిన దుర్గమ్మను దర్శించుకొని, మాజీ దేవాదాయ శాఖ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్థానిక భవన్నారాయణ వీధిలోని శ్రీ కోదండ రామస్వామి వారి దేవస్థానంలో సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణి చేసారు.స్థానిక శేషయ్య వీధిలోని శ్రీ కృష్ణ ప్రార్ధన మందిరంలో జగన్మాత దుర్గమ్మ జన్మనక్షత్రం మూలా నక్షత్రం రోజున సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు.స్థానిక చిట్టినగర్, కుండల బజార్ లోని శ్రీ గంగానమ్మ దుర్గా మారెమ్మ విశ్వేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో జగన్మాతకు ప్రత్యేక పూజలు చేసారు.స్థానిక అయోధ్య నగర్ లోని శ్రీ శివకామేశ్వరి సమేత నీల కంఠేశ్వర స్వామి వార్ల మందిరం నందు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు, కార్యక్రమంలో స్థానిక డివిజన్ ఇంచార్జ్ గుండె సుందర్ పాల్ మరియు తదితరులు పాల్గొన్నారు.స్థానిక గాంధీనగర్ జింఖానా క్లబ్ ఎదురుగ ఉన్న శ్రీ అనుగ్రహ దుర్గా దేవి ఆలయం నందు జగన్మాత దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు.స్థానిక కృష్ణలంక, కాళీనగర్ వద్ద గల శ్రీ కాళీ మాత అమ్మవారి దేవస్థానంలో సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు.స్థానిక భవానీపురం నేతాజీ స్కూల్ రోడ్ లోని శ్రీ దుర్గ మల్లేశ్వర స్వామి వారి ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా మహోత్సవాలలో జగన్మాత దుర్గమ్మ సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు అనంతరం భక్తులకు అమ్మవారి అన్నప్రసాదాన్ని వడ్డించారు, కార్యక్రమంలో 42వ డివిజన్ కార్పొరేటర్ పడిగపాటి చైతన్య రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి దేవి అలంకారంతో దర్శనమిచ్చిన చిట్టినగర్ శ్రీ మహాలక్ష్మిఅమ్మవారు






విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 29: (వార్తా ప్రభ ప్రతినిధి)దసరా ఉత్సవాల సందర్భంగా చిట్టి నగర్ లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు సోమవారం మూలా నక్షత్రం సందర్భంగా శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ప్రారంభమైన ఎనిమిదవ రోజున మూల నక్షత్రం సందర్భంగా శ్రీ సరస్వతీ దేవిని దర్శించుకోవాలననే భక్తి భావనతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రీ సరస్వతి దేవి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళాశ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ మూలా నక్షత్రం ,శ్రీ సరస్వతి దేవి అలంకారం దృష్ట్యా సోమవారం తెల్లవారు జాము నుంచే భక్తులు వేలాదిగా తరలి వచ్చారని చెప్పారు. దేవాలయంలో ఏ విధమైన తొక్కిసలాట లేకుండా చూసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. శ్రీ సరస్వతి దేవి అమ్మవారిని విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి దర్శించుకున్నారని, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశామని చెప్పారు. దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని ప్రతినిత్యం వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు దేవస్థానానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుంటున్నారని, వారిని ఆలయ మర్యాదలతో ఉచిత రీతిన సత్కరిస్తున్నామని చెప్పారు. నిత్యం సాయంత్రం వేళ జరిగే సాంస్కృతిక కార్యక్రమాలకు భక్తుల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ, సహాయ కార్యదర్శి పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), కమిటీ సభ్యులు పోతిన బేసికంటేశ్వరుడు, కామందుల నరసింహారావు, మజ్జి శ్రీనివాసరావు, మజ్జి ఈశ్వరరావు, పోతిన వెంకట ధర్మారావు, పిళ్ళా విజయ్ కుమార్ , తమ్మిన సూర్యకుమారి , తొత్తడి భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రి పై కళామతల్లికి నీరాజనం







విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి) జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ వారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రంను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు జరుగుతుండగా, దేవస్థానం కళావేదికపై చదువులతల్లి, కళామతల్లిరూపంలో దర్శనమిస్తున్న కల్పవల్లికి కళా నీరాజనములను కళాకారులు అందించారు.శ్రీ కనకదుర్గా నగర్ కళావేదికపై ఉదయం నుండి కళా ప్రదర్శనలు కొనసాగుతుండగా జయ దుర్గా, జయ జయ దుర్గా నామస్మరణతో దేవస్థానం పులకించింది.విజయవాడ కు చెందిన నాగయ్య బృందం తాళం భజన, ప్రసాద్ బృందం భక్తి సంగీతం,సాహితీ, వైష్ణవి, వైదేహి,కావ్యబృందాలు భక్తి రంజని కార్యక్రమములు నిర్వహించారు.హైదరాబాద్ కు చెందిన హనుమంతరావు భాగవతార్ – పార్వతీపరిణయం హరి కథను రాగ యుక్తంగా గానం చేశారు.పావని, సాయి నిహారిక, భాగవతుల వెంకట రామ శర్మ, ఎం. అనూష నాయుడు బృందాలు సంప్రదాయనృత్యాలు ప్రదర్శించారు. నగరోత్సవం ఊరేగింపులో విజయవాడకు చెందిన ఎన్. రోహిణి బృందం ప్రదర్శించిన కోలాటనృత్యములు, చెక్క భజనలు భక్తులను భక్తి పథంలో నడిపించాయి.తెనాలికి చెందిన బాలాత్రిపుర సుందరి, విజయవాడకు చెందిన సాహితీ లక్ష్మి, హైదరాబాద్ కు చెందిన విజయవల్లి, నెల్లూరు కు చెందిన పాత్రుడు బృందాలు కూచిపూడి నృత్యాలను ప్రదర్శన చేశారు.దేవస్థానం నుండి ప్రతీ ఒక్క కళాకారులకు ప్రశంశా పత్రం, అమ్మవారి ప్రసాదం, బృందగురువుకు శేష వస్త్రం, జ్ఞాపిక అందిస్తున్నారు. కళా బృందం అందరికి అమ్మవారి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు.

## దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది...

### రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)జగన్మాత జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం రోజున అమ్మ అనుగ్రహం పొందేందుకు వస్తున్న భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పనలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సరస్వతీ దేవి అలంకృత జగన్మాతను ఆయన సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వేద పండితులు ఆలయ సంప్రదాయ స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రం అందజేశారు. మీడియా పాయింట్లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటూ ఉందని తెలిపారు. రాష్ట్రంలోని రైతులందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నానన్నారు. గౌరవ సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం అన్ని వర్గాలకు మేలు చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలు సఫలం కావాలని జగన్మాతను ప్రార్థించానని చెప్పారు. భక్తులకు అవసరమైన ప్రతి అంశంలోనూ అన్ని శాఖలు బాధ్యతగా పనిచేస్తున్నాయన్నారు. ఎక్కడైనా చిన్న చిన్న లోపాలు ఉంటే వాటిని అధికారులకు తెలియజేసేందుకు మీడియా కూడా చాలా చక్కగా తన బాధ్యత నిర్వర్తిస్తోందన్నారు.

## రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కనకదుర్గామాత అనుగ్రహం ఉంటుంది

### రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ఎటువంటి అవాంతరాలు రాకూడదని శ్రీ సరస్వతీ దేవి అలంకృత దుర్గామాతను ప్రార్థించినట్లు సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న దుర్గామాతను సోమవారం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ వేద పండితులు సాంప్రదాయ స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రం అందజేశారు. ఆలయ ప్రాంగణంలో మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. ప్రతి ఇంటికి ఒక పారిశ్రామిక వేత్త, 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు గౌరవ ముఖ్యమంత్రి చేస్తున్న ప్రయత్నాలకు జగజ్జనని అనుగ్రహం ఉండాలని సరస్వతి మాతను కోరుకున్నానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ద్వారా ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందేందుకు ఈ విజయదశమి నాంది కావాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ సరస్వతీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట రుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా సోమవారం మూలా నక్షత్రము సందర్భంగా సరస్వతి దేవి యొక్క అలంకారము ఈ అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ రోజున అమ్మవారి ని ధ్యానించినచో జ్ఞానము విద్య, సంగీతము సాంస్కృతిక కళలకు అధిష్టాన దేవత అమ్మవారి కటాక్షం కలుగుతుంది. అమ్మవారి చెంత చిన్నారులకు అక్షరాభ్యాసం చేసినచో మంచి విశిష్టత కలుగుతుంది. ఈ అమ్మవారికి నైవేద్యంగా స్వచ్ఛమైన పాలతో చేసిన పాయాసం పాలతాలికలు అరటిపండు ద్రాక్ష సపోటా వంటి పళ్ళను నివేదనంగా చేయాలి పూజారులు చెబుతున్నారు. దేవాలయంలో ఉదయం దుర్గా సహిత సరస్వతి మూల మంత్ర మహా హెూమం నిర్వహించారు. వందలాది మంది భక్తులందరూ దేవాలయముకు విచ్చేసి అమ్మవారిని దర్శించి హెూమమును తిలకించి తీర్థ ప్రసాదాలు స్వేకరించారు

## చదువుల తల్లిగా అమ్మ దర్శనం.



విజయవాడ పశ్చిమ, సెప్టెంబరు 29:(వార్తా ప్రభ ప్రతినిధి)కెబిఎన్ కళాశాలలోని శ్రీ దాసాంజనేయస్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శరన్న వరాత్రి మహోత్సవాల్లో సోమవారం అమ్మ వారిని సరస్వతీ స్వరూపంలో అలంకరించారు. సామూహికంగా విద్యార్థుల చేత సరస్వతీ పూజ చేయించి, సరస్వతీ సూక్త పారాయణ చేసారు. తొలుత శ్రీ రుద్ర యాగ సహిత అష్టోత్తర శత చండీయాగం నిర్వహించారు. సామూహికంగా నిర్వహించిన కుంకుమార్చనలో 150 మంది ముత్తయిదువులు పాల్గొన్నారు.హిందూ హై స్కూల్స్ కమిటీ గోపిశెట్టి మల్లయ్య, ట్రెజరర్ బాబా విజయ్ కుమార్, కెబిఎన్ కాలేజీ కార్యదర్శి టి.శ్రీనివాసు పాల్గొన్నారు. వేదపండితులు గరిమెళ్ళ శరవణ దీక్షితులు, ప్రధానార్చకులు సాయికృష్ణ శర్మ వైదిక కార్యక్రమాలు నిర్వహించారు.

# క్లీన్ గ్రీన్ ఉత్సవ్ లో భాగంగా మొక్కలు నాటిన నరసింహ యాదవ్




**తిరుపతి : సెప్టెంబర్ 29: (వార్తా ప్రభ ప్రతినిధి)**స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా క్లీన్ గ్రీన్ ఉత్సవ్ ను పురస్కరించుకుని తూకివాకంలోని ఇంటిగ్రేటెడ్ సాలీడ్ వేస్ట్ మెనేజ్మెంట్ ప్లాంట్ ఆవరణలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కార్పొరేషన్ కమిషనర్ మౌర్య లు మొక్కలు నాటారు. రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి, సదానందం , అధికారులు, సిబ్బంది కలసి సుమారు ఐదు వందల మొక్కలు ప్లాంట్ లో నాటారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి ప్రజలు దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోది పుట్టిన రోజు ప్రారంభమైన స్వచ్ఛత హి సేవ లో భాగంగా నిరుపయోగంగా ఉన్న పార్కులను శుభ్రపరచడం, వీధి మూలల్లో వేసే చెత్తను తొలగించడం, పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ చెకప్ చేయడం, పరిసరాలను శుభ్రంగా ఉంచడం కార్పోరేషన్ సిబ్బంది చేస్తున్నారని ఆయన చెప్పారు. ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిని పచ్చదనంతో పాటు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కార్పోరేషన్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. అక్టోబర్ రెండవ తేది వరకు జరిగే స్వచ్ఛత హి సేవ లో ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కమిషనర్ ఎన్. మౌర్య మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ లో భాగంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. మూడు థీమ్ లుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల్లో సి.టి.యు. నిరంతరం శుభ్రం చేయని ప్రాంతాలను శుభ్రం చేసి సుందరంగా తీర్చిదిద్దడం, సఫాయి మిత్ర సురక్ష లో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు చేయించడం, గ్రీన్ ఉత్సవ్ లో భాగంగా మొక్కలు నాటుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, ఏసిపి లు మూర్తి, మధు, మేనేజర్ హాసీమ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆపన్న హస్తం.... అభాగ్యులకు నేస్తం

**వృద్దులకు,కడుపేదలకు అండగా నిలుస్తున్న లిల్లెమ్మ**





**మైలవరం: సెప్టెంబర్ 29: (వార్తా ప్రభ ప్రతినిధి)** వృద్దులకు,కడుపేదలకు డా.లైన్ ఎస్.లిల్లెమ్మ నేస్తమయ్యారు.రోడ్ల పక్కన ఆపదలో, ఆకలితో ఉన్న అభాగ్యులకు ఆమె అండగా నిలుస్తున్నారు. అభాగ్యుల జీవితాల్లో సంతోషం నింపడంలో తన సంతృప్తి ఉందని లిల్లెమ్మ చెబుతున్నారు.ఎన్టీఆర్ జిల్లా,మైలవరం మండలం, గణపవరం గ్రామానికి చెందిన డా.లైన్ ఎస్. లిల్లెమ్మ గవర్నమెంట్ స్కూల్ రిటైర్డ్ తెలుగు టీచర్.ఆమె సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ జీవితం గడుపుతున్నారు. ఈ నెల 28 వ తేదీ ఆదివారం గుర్రం జాషువా పురస్కార్ అవార్డు అందుకోవడానికి విజయవాడ వెళ్లిన ఆమె గాంధీనగర్ కొత్త పూర్ణానంద కళావేదిక సమీపంలో ఓ అభాగ్యుడికి నగదు సాయం చేశారు.రాఘవయ్య పార్కు సమీపంలో ఓ నిరాశ్రయుడు ఆకలితో అలమటిస్తూ ఉండగాఅతడికి ఆహారం మరియు నీరు అందించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు తీసుకున్నప్పుడు కూడా ఇంత సంతోషం కలగలేదని, అభాగ్యులకు సాయం అందించడం లో సంతోషం కలిగిందని లిల్లమ్మ చెప్పడం విశేషం.ఇదే నాకు నిజమైన దసరా పండుగ అనీ,ఆ భగవంతునికి వందనాలు తెలియజేశా రు.కేవలం స్ఫూర్తి తో చేస్తున్న అతిశయోక్తి మాత్రం కాదన్నారు.

## రైతులు, మిల్లర్లు, ఆర్బికే సిబ్బందితో సమావేశం నిర్వహించిన ఆర్డిఓ హేలా షారోని.



**కంకిపాడు, సెప్టెంబర్ 29 ( వార్తా ప్రభ, ప్రతినిధి)**నా పరిధిలో ఉన్న రైతు సమస్యలు పరిష్కరించి, నా పరిధిలో లేని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని రైతుల, మిల్లర్ల సమావేశంలో ఆర్డిఓ హేలా షారోని అన్నారు. కంకిపాడు మండలం మండల పరిషత్ కార్యాలయం నందు తాహసిల్దార్ భావనారాయణ అధ్యక్షతన రైతులు, మిల్లర్లు, ఆర్ ఎస్ కె కేంద్ర సిబ్బందితో ధాన్యం కొనుగోలు సమయములో తీసుకోవలసిన చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఉయ్యూరు ఆర్డిఓ అధికారిని హేలా షారోని మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు మరికొన్ని రోజుల్లో మొదలవుతున్న సందర్భంగా రైతులు, మిల్లర్లు ,ఆర్ఎస్కె స్థాయిలు సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకే సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నే ధనయ్య మాట్లాడుతూ రైతు కోత కోయటానికి నాలుగు రోజులు ముందు తెలియపరచాలి, మార్కెట్ యార్డులో ధాన్యం ఆరపోసుకోవడానికి ఉన్న స్థలాన్ని రైతులు సద్వినియోగపర్చుకోవాలన్నారు. రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు.వివిధ గ్రామాల రైతులు మాట్లాడుతూ ముఖ్యంగా ధాన్యం కొనుగోలు సమయంలో గోని సంచులు కొరత, తేమశాతం నిర్ధారణలో తేడాలు, ట్రాన్స్పోర్ట్ సమస్యలను, మిల్లర్ల సమస్యలను, అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, సివిల్ సప్లై అధికారులు, అగ్రికల్చర్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కాగిత...

**కృత్తివెన్ను సెప్టెంబర్ 29: (వార్తా ప్రభ ప్రతినిధి)**బంటుమిల్లి మండలం నాగేశ్వరరావు పేట గ్రామంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ శిరీష దంపతులచే శ్రీ సరస్వతి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్కూల్ పిల్లలకు నోట్ బుక్స్ మరియు పెన్నులు అందించడరు



## కృష్ణానది వరద ముంపు ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే

*అండగా ఉంటాం అధైర్య పడవద్దని బాధిత కుటుంబాలకు భరోసా*






**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 29(వార్తా ప్రభ ప్రతినిధి):**కృష్ణా నది ది పరివాహక ప్రాంతాలలో వరద ముంపుకు గురైన లోతట్టు ప్రాంతాలను సోమవారం నాడు స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పర్యటించారు. వరద బాధితులను అడిగి యోగక్షేమాలు తెలుసుకున్నారు. బాధితులకు అండగా ఉండాలని, ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు ఎమ్మెల్యే. వరద వెనక్కి తగ్గిన వెంటనే పారిశుద్ధ్య పనులను పూర్తి చేయాలని చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు మరియు ఇన్చార్జ్ కమిషనర్ మోస్మి గనియ కు సూచించారు.పునరావాస కేంద్రం, భోజనం, తాగునీటి సరఫరా చేయాలన్నారు. పునరావస కేంద్రాలను పరిశీలించారు.బాధిత కుటుంబాలకు అందుబాటులో ఉండాలని నేతలకు సూచించారు.పుష్కర నగర వాసులకు ఇళ్ల స్థలాలు ఇచ్చామని, అక్కడికి వెళ్ళటం లేదని, వెళ్ళమని కోరినట్లు తెలిపారు. వరద ఉధృతి తగ్గుముఖం పడితే విజయ నర్తనం కొండపల్లి ఉత్సవాల్లో కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మసాని సుబ్బారావు, స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిలకడగా కృష్ణానదీ వరద





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 29 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఎగువ ప్రాజెక్టుల నుంచి కృష్ణానదికి వస్తున్న వరద సోమవారం సాయంత్రం నిలకడగా ఉంది. ఇబ్రహీంపట్నం ఫెర్రీ ఘాట్ పైకి వరద నీరు చేరింది. పక్కనే ఉన్న ఫెర్రీ పార్కు, పుష్కర నగర్, ఇసుక రేవు ముంపునకు గురయ్యాయి. మత్స్యకారులు పడవలను ఒడ్డుకు చేర్చారు. సుమారు 150 ఇళ్లలోకి వరద నీరు చేరింది. బాధితులకు స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశారు. పవిత్ర సంగమం ఘాట్ అంచు నుంచి వరద నీరు ప్రవహిస్తోంది. ఇక్కడ విజయనర్తనం కొండపల్లి ఉత్సవ్ పేరుతో శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. దుర్గమ్మ విగ్రహం వెనుక నుంచే కృష్ణమ్మ ప్రవహిస్తోంది. వరద ప్రవాహం అంచున మహోత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో బ్రేక్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆదివారం రాత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అయితే సోమవారం ఉదయం దుర్గమ్మకు యథావిధిగా పూజలు కొనసాగించారు. కాగా ముందుజాగ్రత్త చర్యగా ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని, పడవులను, గజ ఈతగాళ్లను సిద్ధం చేశారు. అందరూ అప్రమత్తంగా ఉండాలని, తీర ప్రాంత ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలిరావాలని అధికారులు చెబుతున్నారు.

## తాగునీరు, పారిశుద్ధ్యం, కుక్కలు, కోతుల బెడద పై ఆగ్రహించిన కౌన్సిల్



**నూజివీడు, సెప్టెంబర్ 29: (వార్తా ప్రభ ప్రతినిధి)** నూజివీడు పట్టణ పరిధిలో ఉన్న మున్సిపల్ కార్యాలయంలో సోమవారం సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గ అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సమావేశంలో పలు సమస్యలపై కౌన్సిల్ సభ్యులు ముక్తకంఠంతో ఆగ్రహం వ్యక్తం చేసిన వైనం కనిపించింది. మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, కొమ్ము వెంకటేశ్వరరావు, టిడిపి ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, వైసిపి కౌన్సిలర్ నౌడు నాగమల్లేశ్వరరావు మరికొందరు కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్య, పారిశుద్ధ్యం, కోతులు కుక్కల బెడద కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగా మోటారు కొనుగోలు చేయడం, సక్రమ నీటి సరఫరా కోసం ఇంజనీరింగ్ అధికారులు ముందుగా చొరవ చూపకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సక్రమ నీటి సరఫరా కోసం ముందుస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. కొందరు పారిశుద్ధ్య సిబ్బంది సెలవు పై వెళితే వారి స్థానంలో మరికొందరిని తాత్కాలిక పద్ధతిలో తీసుకొని పట్టణంలో పారిశుద్ధ్యన్ని సక్రమంగా నిర్వహించేందుకు ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. అన్ని ప్రాంతాలలో కోతులు, కుక్కల బెడద విపరీతంగా పెరిగిపోయిన నేపథ్యంలో ప్రజలు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్న సంఘటనలను కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సరైన సమయంలో సరైన రీతిలో అధికారులు స్పందించాలని కోరారు. అనంతరం ఎజెండాలోని పలు అభివృద్ధి అంశాలపై చర్చించి, కౌన్సిల్ ఆమోదం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ కోఆప్షన్ సభ్యులు రామిశెట్టి మురళీకృష్ణ కుమార్, లాం ప్రసాదరావు, మున్సిపల్ అధికారులు, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గ్రామ దేవత మూలస్థాన ఎల్లమ్మ పాలకమండలి ప్రమాణ స్వీకారం



**చంద్రగిరి: సెప్టెంబర్ 29: (వార్తా ప్రభ ప్రతినిధి)** చంద్రగిరి గ్రామ దేవతగా కొలవబడే శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. సోమవారం పాలకమండ సభ్యులు ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవారి కొలువులో ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు. అనంతరం పాలకమండలి చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ఆలయ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు .ప్రతి శుక్రవారం రాహుకాల సమయంలో అధిక సంఖ్యలో భక్తుల అమ్మవారి అభిషేకానికి వస్తుంటారని అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌస్ బాషా, టిడిపి పట్టణ అధ్యక్షులు సక్కురు ధనుంజయ రెడ్డి, ఉపాధ్యక్షులు లీలా కృష్ణ యాదవ సంఘం నాయకులు కడియాల రవితేజ యాదవ్, ఓంకార్ యాదవ్, పలువురు టిడిపి నాయకులు ,కార్యకర్తలు నూతనంగా ఏర్పడిన పాలకమండలి సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం చంద్రగిరి పట్టణం కోట యూనిట్ ఇంచార్జ్ మండలం లోకేష్ రాయల్ ఆధ్వర్యంలో కాపు బ్రదర్స్ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి అని గజమాలతో సత్కరించి ,పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఆరోగ్య సమస్యల పట్ల జాగ్రత్త వహించాలి





**ఉయ్యూరు టౌన్, సెప్టెంబర్ 29 :-(వార్తా ప్రభ ప్రతినిధి)** రోజువారి విధుల్లో క్షణం తీరికలేని ప్రస్తుత మానవ జీవన శైలిలో ప్రతి ఒక్కరూ ఆరోగ్య సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ఉయ్యూరు మున్సిపాలిటీ వైద్యాధికారి పి గోపీచంద్ సూచించారు. ఎనిమిదవ ఆంధ్ర ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్సిసి ఆధ్వర్యంలో విశ్వశాంతి పాఠశాలలో నిర్వహిస్తున్న వార్షిక శిక్షణ శిబిరంలో క్యాంపు కమాండెంట్ అజిత్ సింగ్ రాటి, డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ కన్నల్ పర్యవేక్షణలో పరిసరాల పరిశుభ్రతతో పాటు సమకాలీన వైద్య విధానాలపై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం ఉదయం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న డాక్టర్ గోపీచంద్ మాట్లాడుతూ చిన్నతనం నుంచే ఆరోగ్య సమస్యలు - నివారణ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఫస్ట్ ఎయిడ్, సిపిఆర్, ఫీట్స్, హెల్త్ అండ్ హై జిన్ లో ఉన్న దశలను ప్రాక్టికల్గా విద్యార్థులకు వివరించారు. డాక్టర్ గోపీచంద్ ను ఫ్లైట్ లెఫ్టినెంట్ జాన్సన్, జూనియర్ వారెంట్ ఆఫీసర్ సూరజ్, సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారులు బ్రహ్మేశ్వరరావు, నీలి రామ్మోహన్, కల్పనా, పి. భాస్కరరావు, ఐ. శ్రీనివాసరావు, కె.వి శ్రీనివాస్, జీసిఐ హారిక, పి ఐ స్టాఫ్ బిస్ట్ తదితరులు పాల్గొన్నారు..

**అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పాటు వంటింటిలో చిన్నపాటి మానవ తప్పిదాల కారణంగా సంభవించే అగ్ని ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా గా ఉండాలని ఉయ్యూరు ఫైర్ స్టేషన్ లీడ్ ఫైర్ మాన్ ఎ. శరణ్ కుమార్ తెలిపారు. సోమవారం సాయంత్రం అగ్ని ప్రమాదాలు - నివారణ కార్యక్రమంలో భాగంగా అగ్ని ప్రమాదాలపై డెమో కార్యక్రమాన్ని నిర్వహించి ఎన్సిసి విద్యార్థిలకు సంపూర్ణ అవగాహన కల్పించారు.
ఘనంగా వడ్డేపల్లి ఇంట్లో సద్దుల బతుకమ్మ వేడుకలు...

## గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ ఎలీషా కు గుర్రం జాషువా అవార్డు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 29(వార్తా ప్రభ ప్రతినిధి):**గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ మోగులూరి ఎలీషా కు గుర్రం జాషువా అవార్డు లభించింది.మహాకవి, నవయుగ కవి చక్రవర్తి, గుర్రం జాషువా జయంతి సందర్భంగా విజయవాడ కౌతాపూర్ణానంద కళా వేదికలో అంతర్జాతీయ సాహిత్య,సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ఈఈ అవార్డు ప్రధానం చేశారు. గ్రేస్ మినిస్ట్రీస్ సేవలను గుర్తించి, మినిస్ట్రీస్ ద్వారా పిల్లల చదువులకు ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్న సంస్థను అభినందిస్తూ, గుర్రం జాషువా అవార్డు పురస్కారంతో పాటు సర్టిఫికెట్,శాలువా గజమాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ యు వి రత్నం, ప్రముఖ రచయిత్రి ధనాశి ఉషారాణి,రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ డాక్టర్ మురళీకృష్ణ, యోహాను, జగన్మోహన్ రావు, గుర్రం జాషువా అభిమానులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణమ్మ చెంత వైభవంగా విజయ నర్తనం

- విజయనర్తనం కొండపల్లి ఉత్సవ్ లో సరికొత్త జోష్
- ప్రేక్షకులను రంజింపజేసిన ప్రదర్శనలు






**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 29 (వార్తా ప్రభ ప్రతినిధి):** స్థానిక పవిత్ర సంగమంలో విజయ నర్తనం కొండపల్లి ఉత్సవ్ వేదికపై ప్రదర్శిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు రంజిపజేశాయి. ఈ వేదికపై శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు ఎనిమిదో రోజుకు చేరాయి. సోమవారం రాత్రి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. శ్రీనివాస్ ఆధ్వర్యంలో మ్యాజిక్ షో, సప్పా శివకుమార్ శిష్య బృందంచే నృత్య ప్రదర్శనలు, ఆంధ్ర నాట్యం శ్రీ నటరాజ రామకృష్ణ కళాక్షేత్రం ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శనలు కట్టిపడేశాయి. ఉదయం, సాయంత్రం అమ్మ వారి విగ్రహానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, కూటమి నాయకులు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ అమలు చేస్తాం : యార్లగడ్డ

## విమానాశ్రయ నిర్వాసితుల కోసం ప్రత్యేక అధికారిని నియమించాలి



**గన్నవరం : సెప్టెంబర్ 29: (వార్తా ప్రభ ప్రతినిధి)** గత ఎన్నికల్లో కూటమి పార్టీలు ప్రకటించిన ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్ పథకాలను, గన్నవరం నియోజకవర్గంలో తాను ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అమలు చేసి తీరుతామని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. గన్నవరం మండలం గొల్లనపల్లి గ్రామంలో సోమవారం ఉదయం లైట్ హోమ్ వైద్యశాలను యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ఈ వైద్యశాలలో పేదలకు కేవలం పది రూపాయలు ఫీజుతో వైద్యం అందించడంతోపాటు, మందులు, రక్త పరీక్షల్లో 50% రాయితీ ఇస్తారని తెలిపారు. గత ఎన్నికల్లో తాను ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా మలవల్లి పారిశ్రామిక వాడను ఇప్పటికే పునరుద్ధరించామని, పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న హామీని త్వరలో ప్రభుత్వం నెరవేరుస్తుందని చెప్పారు. పోలవరం ఏలూరు కాలువ అనుసంధానికి గతంలో టిడిపి ప్రభుత్వం రూ. 15.60 కోట్లు కేటాయించగా తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో నాయకులు కాంట్రాక్టర్లను పెద్ద మొత్తంలో కమిషన్లు కోరడంతో కాంట్రాక్టర్ పారిపోయాడని ఆరోపించారు. ప్రస్తుతం ఈ అనుసంధానానికి రూ.30 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసినట్లు యార్లగడ్డ వివరించారు. ఈ రెండింటి అనుసంధానం వల్ల దాదాపు 80 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. గన్నవరం విమానాశ్రయం ఎదురుగా ఉన్న 12.50 ఎకరాల ప్రభుత్వ భూమిని కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం కోసం సిఆర్డిఏ కి బదిలీ చేశామని కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి నిధులు మంజూరు కావాల్సి ఉందన్నారు. ట్రిబుల్ ఐటీ గచ్చిబౌలి శాఖను గన్నవరంలో ఏర్పాటు చేయించేందుకు తాను చేస్తున్న ప్రయత్నాలు ఓ కొలిక్కి వచ్చాయన్నారు. తాత్కాలికంగా మేధా టవర్స్ లో తరగతులు నిర్వహించేందుకు మంత్రి లోకేష్ ప్రత్యేక అనుమతులు ఇచ్చారని యార్లగడ్డ వివరించారు. పెద్ద ఆవుటపల్లిలో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో సుమారు 85శాతం వరకు రహదారులపై గుంతలు మరమ్మత్తులు చేశామని మరో 15శాతం గుంతలు పూడ్చాల్సి ఉందన్నారు. గన్నవరం నియోజకవర్గం లోని బాపులపాడు, ఉంగుటూరు మండలాలను సైతం విజయవాడ గ్రేటర్ మున్సిపాలిటీలో విలీనం చేసేందుకు గల అవకాశాలను పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు పేర్కొన్నారు. విమానాశ్రయ విస్తరణ కోసం భూములు ఇచ్చిన రైతులు, ఇళ్ళు కోల్పోయిన నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేసినట్లు యార్లగడ్డ తెలిపారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు యార్లగడ్డ తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో లైట్ హోమ్ వ్యవస్థాపకులు ఎలీషా, నాయకులు కోటగిరి వరప్రసాద్, బోయపాటి మురళీకృష్ణ, అన్నే లక్ష్మణరావు, బసవపూర్ణయ్య, వెంకటరత్నం, యనమదల సతీష్, మేడేపల్లి రమ తదితరులు పాల్గొన్నారు.

# కొండపల్లి మున్సిపల్ సమావేశంలో విచిత్ర రాజకీయం

● స్వపక్షంలో విపక్షం గా మారిన వైస్ చైర్మన్ ● బిల్లుల విషయంలో వివరణ ఇవ్వాలని ఆవేశంతో ఊగిపోయిన వైస్ చైర్మన్ ● అంతా సక్రమమేనని చైర్మన్, ఇన్ చార్జి కమిషనర్ వివరణ ఇచ్చిన సంతృప్తి చెందని వైస్ చైర్మన్ ● తమ పాత్ర లేదంటూ.. విపక్షాల చమత్కారం



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 29 (వార్తా ప్రభ ప్రతినిధి):** అధికార పార్టీ వైస్ చైర్మన్ విపక్ష సభ్యుడిగా మారిపోయారు. మున్సిపల్ అధికారులు ఇష్టారాజ్యంగా బిల్లులు చేస్తున్నారని, దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కౌన్సిలర్ లకు తెలియకుండా ఏ బిల్లులు చేయడానికి వీల్లేదని, ప్రతి బిల్లు కౌన్సిలర్ లకు తెలియజేయాలని ఫైర్ అయ్యారు. కొండపల్లి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం కౌన్సిల్ హాల్ లో మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఎజెండాలోని అంశాలను మున్సిపల్ అధికారులు చదివి వినిపించారు. అనంతరం బిల్లుల విషయమై వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు పట్టుబట్టారు. స్వపక్షంలో విపక్షంలా మారారు. అధికారులను వెనకేసుకుని రావాల్సిన పనిలేదని చైర్మన్ చిట్టిబాబును ఉద్దేశించి మాట్లాడారు. బిల్లుల చెల్లింపులో అవినీతి చేస్తున్నారని వైస్ చైర్మన్ ఆరోపించగా ఇన్ చార్జి కమిషనర్ మోష్మీ గనియా స్పందించి తనపై నిరాధార ఆరోపణలు చేయొద్దన్నారు. అనవసరంగా అవినీతి ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇన్ చార్జి కమిషనర్, వైస్ చైర్మన్ మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. ఒక పనికి సంబంధించి పని చేయకుండానే బిల్లు పెట్టారని వైస్ చైర్మన్ ఆరోపించగా, వర్క్ జరిగిన తరువాతే బిల్లు పెట్టారని చైర్మన్ చిట్టిబాబు సమాధానమిచ్చారు. అయితే వైస్ చైర్మన్ ఎక్కడ చేశారని తిరిగి ప్రశ్నించగా ఆ వర్క్ తానే చేశానని చైర్మన్ వివరించారు. చైర్మన్, విపక్ష, స్వపక్ష కౌన్సిలర్లు సర్ది చెప్పే ప్రయత్నం చేసినా వైస్ చైర్మన్ వినలేదు. తన ఆవేశాన్ని, ఆగ్రహాన్ని చైర్మన్ చిట్టిబాబు, ఇన్ చార్జి కమిషనర్ మోష్మీ గనియా ఎదుట వ్యక్తం చేశారు. బిల్లుల విషయమై అకౌంటెంట్ వివరణ ఇచ్చినా వైస్ చైర్మన్ సంతృప్తి చెందలేదు. దీనిపై చైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ అధికారులను గౌరవించాలని వైస్ చైర్మన్ కు హితవు పలికారు. మహిళ కాబట్టే గౌరవించి మాట్లాడుతున్నానని ఇన్ చార్జి కమిషనర్ మోష్మీ గనియాను ఉద్దేశించి వైస్ చైర్మన్ అన్నారు. మొత్తంమీద కొండపల్లి మున్సిపల్ సమావేశంలో విచిత్ర పరిస్థితి ఏర్పడింది. ఇటు అధికార పార్టీ, అటు ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్ లు పూర్తిస్థాయిలో సమావేశానికి హాజరు కాలేదు. వైసీపీ ఫ్లోర్ లీడర్ గుంజ శ్రీనివాసు, కౌన్సిలర్ మొగిలి దయ మాట్లాడుతూ సమావేశంలో ప్రతిపక్ష సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యలపై చర్చించకుండా హడావిడిగా పనులకు ఆమోదం తెలుపుకోవడం సరికాదన్నారు. ప్రతిపక్ష కౌన్సిలర్ లకు విలువ ఇవ్వాలని సూచించారు. స్థానిక కౌన్సిలర్ ఉంటే ప్రజా సమస్యలపై అవగాహన ఉంటుందని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవచ్చన్నారు. చైర్మన్ మాట్లాడుతూ తప్పకుండా ప్రజా సమస్యల పరిష్కారం, పట్టణ అభివృద్ధికి కలిసి పనిచేద్దామన్నారు. ఏపీ సీఆర్డీయే నిధులు రూ.2.70 లక్షలు, ఎంజీఎఫ్ నిధులు రూ.13.65 లక్షలు, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.12.39 లక్షలు మొత్తం రూ.2.96 కోట్ల పనులకు సమావేశం ఆమోదం తెలిపింది.

# అంగన్వాడి సెంటర్ లో బాల్య సంరక్షణ, విద్యపై అవగాహన సదస్సు....



**కృత్తివెన్ను సెప్టెంబర్ 29: (వార్తా ప్రభ ప్రతినిధి)** సోమవారం బంటుమిల్లి మండలం మల్లేశ్వరం అంగన్వాడి సెంటర్ నందు సిడిపిఓ సముద్రవేణి ఆధ్వర్యంలో బాల్య సంరక్షణ,విద్యపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సముద్రవేణి మాట్లాడుతూ పిల్లల సమగ్ర అభివృద్ధి గురించి గర్భవతులకు బా లింతలకు వివరించారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల వయసు కలిగిన పిల్లలను అంగన్వాడి స్కూల్లో పంపించే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో జరిగే కార్యక్రమాల గురించి ప్రీస్కూల్ గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రేవు నాగలక్ష్మి, ఎం ఎల్ హెచ్ ఓ స్వరూప అంగన్వాడీ టీచర్స్ పి. నాగేంద్ర కుమారి, కె.సుజాత, పి.నాగమణి, సిహెచ్ వెంకటేశ్వరమ్మ, గర్భవతులు బాలింతలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు....

# కేపి.హెచ్.బి కాలనీ లో "మిరాయ్" సినిమా హీరోయిన్ రితిక నాయక్ సందడి





**కూకట్ పల్లి, సెప్టెంబర్29(వార్తాప్రభ):**"మీ మా జ్యువెలరీ" కి సంబంధించి తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి షోరూంను కేపి.హెచ్.బి కాలనీ లోని 3వ ఫేజ్ లో మిరాయి సినిమా హీరోయిన్ రితిక్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం బంగారం ధరలు ఆకాశం తాకుతున్న వేల వినియోగదారులకు అందుబాటులో ఉండేలా డిజైన్ల ఉన్నాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 2 షో రూమ్స్ ఉండగా తెలంగాణ మొదటి షో రూమ్ ను నెలకొల్పామని నిర్వాహకులు మీ మా సుధాకర్ వెల్లడించారు. సరసమైన ధరలో వివిధ రకాల డిజైన్లతో ప్రతి ఒక్కరికి నచ్చేలా కష్టం ఇది కూడా చేస్తామని అన్నారు. తమ ప్రత్యేక వచ్చి రాగి తో ఆభరణాలు తయారు చేసి వాటి మీద 24 క్యారెట్స్ గోల్డ్ షీట్ తో తయారు చేస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. రెండు గ్రాముల నుండి బంగారు ఆభరణాలు ప్రారంభించి వినియోగదారులకు అవసరమైన విధంగా అన్ని రకాలుగా తయారు చేస్తామని తెలిపారు. బయట 100 గ్రాముల తో తయారు చేసే ఆభరణాలు తో పోలిస్తే మా దగ్గర 10 గ్రామాలు చేసి ఇస్తాం అన్నారు. వాటి నాణ్యత,నిర్వహణ కూడా సులభం అని 4 తరాలు అయిన కూడా అలానే ఉంటాయి అని వాటికి మా భరోసా అని వెల్లడించారు.

# సద్దుల బతుకమ్మ సందడి

## అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగ

## మహిళలంతా సద్దుల బతుకమ్మ తో రావడంతో తొర్రూర్ పెద్ద చెరువు పూలవనంగా మారింది



**తొర్రూర్ సెప్టెంబర్ 29(వార్తా ప్రభ )**తొర్రూర్ డివిజన్ కేంద్రంలో పెద్ద చెరువు వద్ద పట్టణంలో ఉన్న మహిళా మణులంత రంగురంగుల పూలతో సద్దుల బతకమ్మ పేర్చి సందడి చేశారు. చెరువు అంత పూలవనంగా మారింది. సోమవారం ఈ పండుగ చివరి రోజు కావడంతో మహిళలంతా కోలాటపాటలతో డీజే మోతలతో, ఆటపాటలతో అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగ సందడి చేయడం జరిగింది. ప్రతి ఏటాబతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతిలో ముఖ్యమైన ఘట్టం. ఇది స్త్రీల పండుగ. ప్రపంచంలో పువ్వులతో దేవుడిని పూజించే సంస్కృతి ఉంటే, కానీ తెలంగాణలో పూలనే దేవుడిగా ఆరాధించే గొప్ప సాంస్కృతి ఉండడం గర్వకారణం. ఈ తొమ్మిది రోజుల పండుగలో, మహిళలు రంగురంగుల పూలను ఏడు అంచులున్న బతుకమ్మలో పేర్చి, దేవుని పూజించి, బతుకమ్మ పాటలు పాడుతారు. ప్రతిరోజు వివిధ రకాల పప్పులు, ధాన్యాలతో చేసిన నైవేద్యాలు గౌరమ్మకు సమర్పిస్తారు. చివరి రోజున సద్దుల బతుకమ్మతో ముగిస్తారు. బతుకమ్మ పండుగలో ముఖ్యమైన అంశాలుపూల అమరిక: మహిళలు బతుకమ్మను త్రిభుజాకారంలో తంగేడు, గునుగు, ఎరుపు బంతి పువ్వులు వంటి పలు రకాల పువ్వులతో అలంకరిస్తారు.



**నైవేద్యాలు:** ప్రతిరోజు గౌరమ్మకు ప్రత్యేక నైవేద్యాలు సమర్పిస్తారు. మొక్కజొన్నలు, జొన్నలు, నువ్వులు, పప్పులు, బెల్లం, పాలు వంటివి వీటిలో ఉంటాయి.

**పాటలు మరియు ఆటలు:** బతుకమ్మ చుట్టూ మహిళలు చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ, వలయాలుగా తిరుగుతూ ఉంటారు.

**సంస్కృతి, సంప్రదాయాలు:** ప్రకృతితో అనుబంధాన్ని, స్త్రీ శక్తిని, పంటల ప్రాముఖ్యతను ఈ పండుగ తెలియజేస్తుంది. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై ఈ పండుగ సద్దుల బతుకమ్మ పండుగ చివరి రోజు కావడంతో కార్యక్రమం అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుంది. ఈ పండుగ తెలంగాణ సంస్కృతి మరియు సంప్రదాయాలకు ప్రతీక. ఇది కేవలం పూల పండుగే కాదు, స్త్రీల ఆనందానికి, పర్యావరణాన్ని గౌరవించడానికి కూడా ఒక గుర్తు. అక్క చెల్లెల్లు మన సాంస్కృతి సాంప్రదాయానికి ఓ చిహ్నలుగా ఈ పండుగ తెలంగాణలో మహిళ లోకానికి ప్రత్యేకతను కలిగి ఉంటుంది. ఈ సంస్కృతి అనేది ప్రపంచంలో తెలంగాణ రాష్ట్రంలో తప్ప మరి ఎక్కడా కూడా కనిపించదు.

# ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థులకు సన్మానం

## ఆర్థికసాయం అందించిన తొర్రూరు ఏఎంసి చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి



**తొర్రూరు : సెప్టెంబర్ 29(వార్తా ప్రభ)** తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామానికి చెందిన అతియా తరన్నుమ్ నెట్ – యూజీ 2025లో 509 మార్కులు సాధించి వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో ప్రభుత్వ ఎంబిబిఎస్ సీటు సాధించింది. అలాగే ధర్మారపు లోకేష్ మంచిర్యాల గవర్నమెంట్ మెడికల్ కాలేజ్‌లో ఎంబిబిఎస్ ప్రభుత్వ సీటు దక్కించుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి వీరిని కలసి శాలువ కప్పి సన్మానించారు. అనంతరం అనుమాండ్ల మాధవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంబిబిఎస్ సీటు సాధించడం అంత తేలికకాదు. ఎన్నో కష్టాలు ఎదుర్కొని తల్లిదండ్రుల కలను నెరవేర్చిన ఈ విద్యార్థులు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారు. వీరి విజయాన్ని చూసి మరెందరో విద్యార్థులు ఉన్నత చదువులు కొనసాగించి మన ఊరికి మంచి పేరు తీసుకొస్తారని ఆశిస్తున్నాను. ఏ పేద విద్యార్థి ఉన్నత విద్య కొనసాగించేందుకు అవకాశం వచ్చినా, మాధవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ముందుండి సహాయం చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, వివిధ కుల సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# దూరదర్శన్ కేంద్రం ప్రాంతీయ వార్త విభాగ సహాయ సంచాలకులు గా భగాతి తారకప్రసాద్



**విజయవాడ, సెప్టెంబర్ 29: (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ దూరదర్శన్ కేంద్రం ప్రాంతీయ వార్త విభాగ సహాయ సంచాలకులు (వార్తలు) గా శ్రీతారకప్రసాద్ ఈ రోజు బాధ్యతలు స్వీకరించారు. వారు ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ అధికారిగా 2000 నుంచి కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖలో వివిధ హెూదాల్లో పని చేశారు. వారు ఆకాశవాణి న్యూఢిల్లీ న్యూస్ సర్వీసెస్ డివిజన్ లో సహాయ సంచాలకుడిగా పని చేస్తూ విజయవార్త దూరదర్శన్ కు బదలిపై వచ్చారు. ఆయన గతంలో నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాలో ఫీల్డ్ పబ్లిసిటీ అధికారిగా పని చేశారు. ఆయనకు దూరదర్శన్ ప్రాంతీయ వార్త విభాగం అధిపతి షఫి మహమ్మద్, దూరదర్శన్ సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తారక ప్రసాద్ మాట్లాడుతూ కొత్త టెక్నాలజీ వినియోగించుకుంటు మానవీయ కోణంలో వార్తలను ప్రసారం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.

# యావత్ దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకం ప్రధాని మోడీ జీవిత విశేషాలు

● కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 29 (వార్తాప్రభ):**ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకుని సేవా పక్షం లో భాగంగా సెప్టెంబర్ 30వ తేదీ సాయంత్రం 5 గంటలకు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్,కొండాపూర్ లో జరగబోయే "మేరా దేశ్ పహలే %–% ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ నరేంద్ర మోడీ"ప్రత్యేక ప్రదర్శన ఏర్పాట్లను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గౌతమ్ జీ,ప్రేమేందర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్,రంగారెడ్డి జిల్లా సేవా పక్షం కన్వీనర్ రాధాకృష్ణ యాదవ్,రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్,రంగారెడ్డి జిల్లా బీజేపీ పదాధికారులు,సీనియర్ నాయకులు తో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజకీయ ప్రస్థానంలో ప్రజలకు తెలియని స్ఫూర్తిదాయకమైన విశేషాలు ఈ ప్రదర్శనలో ప్రతిఫలిస్తాయి. అందువల్ల పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని మోదీజీ జీవనయాత్రను తెలుసుకోవాలని" పిలుపునిచ్చారు

# అతిపెద్ద బతుకమ్మతో ఊరేగింపు, ఆటపాటలు నిమజ్జన కార్యక్రమం...



**కూకట్ పల్లి,సెప్టెంబర్ 29(వార్తప్రభ):**కూకట్ పల్లి ప్రాంతానికి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఇంట్లో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి అతిపెద్ద బతుకమ్మను వివిధ రకాల పూలతో అందంగా అలంకరించి పవిత్రంగా పూజలు చేసి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఊరేగింపుగా బతుకమ్మను తీసుకువెళ్లి కూకట్ పల్లి లో ఒకచోట ఉంచి అక్కడ బతుకమ్మ చుట్టూ కుటుంబ సభ్యులు ఆడి పాడి అనంతరం ఐడియల్ చెరువులో నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు కూకట్ పల్లి ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆంధ్ర ప్రదేశ్ లో సభ్యత్వాల్లో ప్రధమ స్థానం లో నిలిచిన హనుమాన్ జంక్షన్ మానవత



**హనుమాన్నృ జంక్షన్నృ సెప్టెంబర్ 29(వ్యార్తాప్రభ)** వరుసగా నాలుగవ సంవత్సరం కూడా ఒక్కడే 1000 సభ్యత్వాలను పూర్తిచేసి హనుమాన్ జంక్షన్ మానవత శాఖను నాలుగవ సంవత్సరం కూడా 2000 సభ్యత్వాలు పూర్తిచేసిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు రికార్డ్ సృష్టించారు. గత నాలుగు సంవత్సరముల నుండి 1000 సభ్యత్వాలు చొప్పున మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ లో సభ్యులను చేర్పిస్తూ హనుమాన్ జంక్షన్ శాఖను 2000 పూర్తి చేయిస్తూ ఆంధ్రప్రదేశ్లో ఉన్న రూరల్ శాఖలలో ప్రథమ స్థానంలో నిలిపిన చైర్మన్ మారు బోయిన కోటేశ్వరరావు ను పలువురు అభినందించారు. మానవతా హనుమాన్ జంక్షన్ శాఖ పరిసర గ్రామాలలో విద్యా వైద్యము పై ప్రతి సంవత్సరము 9 లక్షల పైన ఖర్చు చేస్తూ విద్యార్థులకు పేషెంట్లకు మానవతా ఉన్నదని భరోసాను కల్పిస్తున్నారు. దాతల సహకారంతో 60 లక్షలు విలువ గల స్థలాన్ని సేకరించి 25 లక్షలతో కార్యాలయాన్ని నిర్మించి ఎనిమిది లక్షలతో శాంతి రథాన్ని రెండు లక్షలతో వాటర్ ట్యాంకర్ ను నాలుగు ఫ్రీజర్ బాక్స్ లతో ఫ్రీజర్ బాక్స్ లకు శాంతి రథాలకు షెడ్లు నిర్మించి సంస్థను ముందుకు తీసుకు వెళుతున్నారు. 12 సంవత్సరాల నుండి చైర్మన్ గా పని చేస్తూ మూడు సంవత్సరముల క్రితం కృష్ణాజిల్లా బాధ్యతలను స్వీకరించి 16 శాఖలను ప్రారంభించి ఈ సంవత్సరం 20 శాఖలకు విస్తరించవలెనని కృషి చేస్తున్నారు . వ్యవస్థాపకులు రామచంద్ర రెడ్డి ఆశీస్సులతో ఉమ్మడి కృష్ణాజిల్లాకు శాశ్వత సెంట్రల్ కమిటీ చైర్మన్ గా మరియు రాష్ట్ర కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం రాష్ట్రంలోనే విద్యానిధిని ప్రారంభిస్తున్న రెండవ జిల్లాగా 50 లక్షల లక్ష్యంతో వ్యవస్థాపకులచే ప్రారంభించి దాని చైర్మన్ గా ఇప్పటికీ 25 లక్షలు జమ చేయించారు. హనుమాన్ జంక్షన్ శాఖలో విశ్రాంత ఉద్యోగుల సహకారంతో ప్రతి సంవత్సరం కనీసం 125 కార్యక్రమాలు నిర్వహిస్తూ రాష్ట్రంలోనే సేవా కార్యక్రమాలలో ప్రథమ స్థానంలో ఉంచడానికి కృషి చేస్తున్నారు. మానవతా సంస్థలో పనిచేయుట వలన ఆరోగ్యంగా ఆనందంగా జీవిస్తున్నామని తెలియజేస్తున్నారు. భవిష్యత్తులో ఉమ్మడి 13 జిల్లాలలో అన్ని మండలాలలో శాఖలను ఏర్పాటు చేయుటకు కృషి చేయగలమని వ్యవస్థాపకులు ఆశీస్సులతో లక్ష్యాన్ని చేరగలమని మారుబోయిన ఆశాభావం వ్యక్తంచేశారు.

# జగన్మాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలి

● గుడివాడ పట్టణంలో వైభవోపేతంగా జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. శ్రీ సరస్వతి అమ్మవారిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే.. చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయిస్తూ ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే రాము..







**గుడివాడ,సెప్టెంబరు 29 (వార్తాప్రభ) :** అమ్మలు గన్న అమ్మ శ్రీ జగన్మాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా జీవించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. పట్టణంలో వైభవోపేతంగా జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే రాము సోమవారం ఉదయం పాల్గొన్నారు. మూలా నక్షత్రం సందర్భంగా శ్రీ సరస్వతి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారికి ఎమ్మెల్యే రాము విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా బంటుమిల్లి రోడ్డులోని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో వేడుకల్లో పాల్గొనందుకు వచ్చిన ఎమ్మెల్యేకు దేవాదాయ శాఖ అధికారులు, వేద పండితులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి పట్టు వస్త్రాలను శిరస్సుపై ఉంచుకొని ప్రదక్షిణలు చేసిన ఎమ్మెల్యే రాము.. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య పట్టు వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందుకున్న ఎమ్మెల్యే రాముకు వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. మూల నక్షత్రం పర్వదినం సందర్భంగా దేవస్థాన మండపంలో జరుగుతున్న సామూహిక అక్షరాభ్యాస వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పలువురు చిన్నారులను ఒళ్ళో కూర్చోబెట్టుకొని అక్షరాలు రాయిస్తూ అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా చిన్నారులకు నోట్ పుస్తకాలు అందించిన, ఎమ్మెల్యే రాము వారికి ఆశీస్సులు అందిస్తూ దీవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఎంతో వైభవంగా జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. అమ్మవారి ఆశీస్సులతో కూటమి ప్రభుత్వానికి, ప్రజలందరికీ సకల విజయాలు కలగాలని ఆయన ప్రార్థించారు. ప్రజలందరి పైన అమ్మవారు చల్లని ఆశీస్సులు ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. అనంతరం జగన్నాథపురంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారు అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే.... అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం, లీలామహల్ రోడ్డు శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానం, ధనియాల పేట భక్త బృందం ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు చేకూరు జగన్మోహనరావు, శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం ఈవో కందుల గోపాలరావు, ఉత్సవ కమిటీ చైర్మన్ పట్టపు చిన్న, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థాన కమిటీ చైర్మన్ జవ్వాజి గంగరాజు, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన కమిటీ చైర్మన్ లింగం చిట్టిబాబు, శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానం కమిటీ చైర్మన్ హరిబాబు, ఈవో గంగు శిరీష, టిడిపి నాయకులు నిమ్మగడ్డ సత్యసాయి, గోకవరపు సునీల్, మజ్జాడ నాగరాజు, గద్దం ప్రకాష్ దాస్, అల్లాడ శ్రీనివాస్, జనసేన నాయకులు వేమూరి త్రినాథ్, కోసూరు ఆంజనేయులు, దేవాలయాల ధర్మకర్తల కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు, దేవదాయ శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జంక్షన్ ఆంజనేయస్వామిని దర్శించుకుని, నూతన పాలకవర్గాన్ని చేత ప్రమాణ స్వీకారం చేయించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి




**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 29 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్లో సోమవారం ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ నూతన పాలకవర్గాన్ని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులకు మంత్రి అభినందలు తెలిపారు. ముందుగా ఆలయ నూతన ధర్మకర్తల చైర్మన్, మండలి సభ్యులు, ఆలయ అర్చకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఆంజనేయ స్వామిని దర్శించుకుని మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలను అందజేసి, ఆంజనేయస్వామి ఫోటో జ్ఞాపికను అందించి, ఆలయ ప్రధాన అర్చకులు మంత్రికి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ హనుమాన్ జంక్షన్లో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయం నడిబొడ్డున ఉందని, ఏటువంటి అసౌకర్యం కలవకుండా సకల సౌకర్యాలు కల్పించి త్వరితగతిన భక్తులకు దర్శనాలు చేయించాలన్నారు. ఆలయం అభివృద్ధికి, సంస్కృతి సంప్రదాయాలను, కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. భక్తులకు దైవదర్శనాలు, అన్ని సౌకర్యాలు కల్పించి, భక్తులు మన్ననలు పొందినప్పుడే పాలకవర్గంకు మంచిగుర్తింపు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ నూతన చైర్మన్, సభ్యులు, వారి కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు, భక్తులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయానికి గురవుతున్న కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్

● డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశి భూషణ్.. డిజిటల్ బుక్ లో నమోదు అవుతున్న ఫిర్యాదులు, వీడియోలు



**గుడివాడ,సెప్టెంబరు 29 (వార్తాప్రభ) :** కూటమి పాలన ఎలా ఉందో ప్రజలకు తెలుసని.. వైఎస్సార్‌సీపీ శ్రేణులను ఇబ్బంది పెట్టే వారికి భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని వైఎస్సార్ శేణులు హెచ్చరించారు. స్థానిక రాజేంద్రనగర్‌లోని వైకాపా కార్యాలయంలో డిజిటల్ బుక్, క్యూఆర్ కోడ్ వాల్ పోస్టర్ ను వైకాపా రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశి భూషణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్యాయానికి గురైన వైకాపా కార్యకర్తల కోసం డిజిటల్ బుక్ ప్రారంభించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.. రాష్ట్రంలో ప్రతి కార్యకర్తకి, సామాన్య ప్రజలకు ఏ అన్యాయం జరిగినా ఈ డిజిటల్ బుక్ లో నమోదు చేయవచ్చని, తమకు జరిగిన అన్యాయాన్ని ఎవరు అయితే నమోదు చేసుకున్నారో జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే వారందరికీ కూడా తగు న్యాయం జరుగుతుందని తెలిపారు. డిజిటల్ బుక్ రెండు రకాలుగా పని చేస్తుందని, మొదటిది డిజిటల్ బుక్ పోర్టల్లో ఫిర్యాదు చేయొచ్చు. అందుకోసం వెబ్ సైట్ లోకి ఎంటరై మీ ఫోన్ నంబర్ టైప్ చేయగానే ఓటీపీ వస్తుంది. దానిని ఎంటర్ చేయగానే లొకేషన్, కెమెరా పర్మిషన్ అడుగుతుంది. పర్మిషన్ ఇవ్వగానే, మీకు జరిగిన అన్యాయాన్ని అడుగుతుంది. ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్స్ అప్ లోడ్ చేసేందుకు సౌలభ్యం ఉంటుంది. మీరు ఎంటర్ చేసిన డేటా ఆ డిజిటల్ బుక్ స్టోర్ అవుతుంది. ఇది ఒక పద్ధతి. రెండోది ఐవీఆర్ఎస్ విధానం. ఫోన్ నంబర్ 040-49171718 ద్వారా కూడా అన్యాయానికి గురైన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఈ నంబర్కు ఫోన్ చేసి డిజిటల్ బుక్లో ఫిర్యాదు చేయొచ్చు. మీరు ఫోన్ చేసిన వెంటనే బీప్ సౌండ్ వస్తుంది. ఫోన్ చేసిన వారు తాము ఏ నియోజకవర్గం వారో చెప్పాలి. తర్వాత ఎవరి మీద ఫిర్యాదు చేస్తున్నారో, జరిగిన అన్యాయం ఏమిటో వివరాలు చెప్పాలి. ఆ విధంగా ఆ నంబర్కు ఫోన్ చేయగానే సమాచారం తీసుకుంటారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొర్ల శ్రీను, పాలేటి చంటి, మట్ట జాన్ విక్టర్, కొంకితల ఆంజనేయ ప్రసాద్, అడబాల అప్పారావు, కందుల నాగరాజు, సుందర్ రావు, మురళీ, తులిమిల్లి యేషయ్య, వడ్లాని సుధాకర్, సింహాద్రి రాంబాబు, బాజీ, సయ్యద్, అల్లం రామ్మోహన్, వెంపల అప్పారావు, రమణ కుమార్, అద్దేపల్లి పురుషోత్తం, చుండూరు శేఖర్, చుండి బాబి, రమిజా, సునీత, సురేఖ, మూడేడ్ల ఉమా, హారిక, మరియు వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవలకు మారు పేరు మానవత సేవా సంస్థ, గుడివాడ



**గుడివాడ,సెప్టెంబరు 29 (వార్తాప్రభ) :** నిస్వార్థ సేవలకు మారు పేరు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గుడివాడ అని పలువురు వక్తలు కొనియాడారు. సెప్టెంబర్ నెలలో ఆఖరి సమావేశం మానవ స్వచ్ఛంద ఆఫీసులో ఆదివారం ఉదయం నిర్వహించారు. సంస్థ యొక్క కార్యక్రమాలు అలాగే సెప్టెంబర్ నెలలో జమ ఖర్చులు కోశాధికారి జమ ఖర్చులు వివరించడం జరిగినది. సన్మాన గ్రహీతలకు బొప్పన రామారావు రిటైర్డ్ హెచ్ఎం బొప్పన అనసూర్యావతి రిటైర్డ్ టీచర్ దంపతులకు బొకేలతో దుశ్యాలువతో జ్ఞాపికతో సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు 10వేల రూపాయల చెక్కును మానవతా సంస్థకు సేవకార్యక్రమాల నిమిత్తము అలాగే మరో సభ్యులు డైరెక్టర్ గుత్తా నళిని తల్లిదండ్రులు పిన్నమనేని సుభాష్ చంద్రబోస్ రాజ్యలక్ష్మి దంపతులు 25వేల రూపాయలు చెక్కును సంస్థకు అందించడం జరిగినది. డొనేషన్ అందించిన దాతలకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సర్వదా కృతజ్ఞత కలిగి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా నిత్యశ్రీ ఏడు సంవత్సరాల వయసుగల చిన్నారికి షుగర్ వచ్చినందువల్ల వైద్య నిమిత్తము ఐదు వేల రూపాయలు నగదు అందజేశారు. మరో 5000వేల రూపాయల నగదు కైలే అప్పారావు కుమారుడు కాలు తీసేసినందు వల్ల వైద్య ఖర్చులకు గాను ఇవ్వడం జరిగింది. అల్పాహారమునకు మన సభ్యుడు నాగేశ్వర శర్మ గారి కుమార్తె సత్యవాణి ప్రేక్కి అమెరికా నుంచి వితరణ చేశారు. గుప్తా గారు రు॥ 500/-లు సేవా కార్యక్రమాలకు డొనేట్ మరియు ఆది రాజు గారు సేవా కార్యక్రమాల నిమిత్తం రు॥1000/- రూపాయలు డొనేట్ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రెసిడెంట్ సీతారామస్వామి ఉమ్మడి కృష్ణా జిల్లా పర్యావరణ కమిటీ చైర్మన్ దండమూడి జయలక్ష్మి సంస్థ చైర్మన్ వేణుగోపాలరావు సెక్రటరీ పద్మజ కోశాధికారి రాధాకృష్ణ వైస్ ప్రెసిడెంట్ ఘంటసాల రామకృష్ణ జాయింట్ సెక్రటరీ మోహన్ రావు సంస్థ కోశాధికారి రాధాకృష్ణ కార్యవర్గ సభ్యులు వీర లక్ష్మయ్య గంటా చంద్రశేఖర రావు వాసుదేవరావు మరియు తిరుపతయ్య గారు కోన రామారావు గుత్తా రాంప్రసాద్ నళిని దంపతులు గుత్తా వంశీ, బసవన్న, ఆలీ, రంగారావు, ఎన్ అర్జున్ రావు దంపతులు, చింతలూరి సత్యనారాయణ, సూరిబాబు గారునాయుడు, ఆదిరాజు, గుప్తా, హైమావతి వసుంధర, సన్మాన గ్రహీతల స్నేహితులు ఇతర సభ్యులతో కార్యక్రమం వైభవముగా నిర్వహించారు.

# రాజగోపురం పనుల నిమిత్తం భక్తుల భూరి విరాళాలు



**గుడివాడ,సెప్టెంబరు 29 (వార్తాప్రభ) :** పట్టణం బంటుమిల్లి రోడ్డు లోవేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత భీమేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఐదంతస్తుల రాజగోపురం పనులు పునః ప్రారంభం జరిగి ఉన్నందున సదరు రాజగోపురం నిర్మాణం నిమిత్తం గుడివాడ పట్టణ వాస్తవ్యులు వాసన ఎస్ ఎన్ బి ఎస్ శంకర్రావు రు॥ 10116/-లు మరియు గుడివాడ పట్టణ వాస్తవ్యులు రంగస్వామి కారుప్ప స్వామి సుధా దంపతులు. రు॥ 10116/-విరాళముగా ఇచ్చి ఉన్నారు అని కార్యనిర్వహణాధికారి కేవీ గోపాలరావు వేరు వేరు ప్రకటన లలో తెలియజేసారు. పై కార్యక్రమంలలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టైఫాయిడ్ జ్వరంతో మహిళ మృతి

-ఆందోళనలో గుమ్మడిదుర్రు ప్రజలు



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 29 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం, గుమ్మడిదుర్రు గ్రామంలో స్థానికంగా నివాసం ఉంటున్న నరసింహ శెట్టి పద్మావతి (37 సం.)గత మూడు రోజుల నుంచి టైఫాయిడ్ జ్వరంతో బాధపడుతూ స్థానికంగా ఉంటున్న ఆర్.ఎం.పి. లతో వైద్యం చేయించుకోనగా పరిస్థితి విషమించడంతో దగ్గర్లో ఉన్న నందిగామ గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు మెరుగైన వైద్యం కోసం విజయవాడ గవర్నమెంట్ హాస్పిటల్ కి పంపించారు. వైద్యం జరుగుతుండగా సోమవారం తెల్లవారుజామున మృతి చెందడంతో స్థానికంగా ఉంటున్న ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే తగ్గు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు...

# వీరవల్లి షిరిడి సాయిబాబా ఆలయంలో అమ్మవారు సరస్వతి దేవి రూపంలో



**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 29 (వార్తాప్రభ) :** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కృష్ణాజిల్లా బాపులపాడుమండలం వీరవల్లి షిరిడి సాయిబాబా వారి ఆలయంలో అమ్మవారు సరస్వతి దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. మూలానక్షత్రం సందర్భంగా రావి శ్రీరామ్, కుసుమ దంపతులు సరస్వతీ పూజలో పాల్గొన్నారు. అమ్మవారి సన్నిధి లో అష్టోత్తరం కుంకుమార్చన అర్చకులు శ్రీనివాసరావు నిర్వహించగా భక్తులు లలితా సహస్రనామ, విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు. అమ్మవారికి నందమూరి శ్రీనివాసరావు, అనిత దంపతులు పొట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ పూజలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు పూజలో ఉంచిన పెన్నులు పుస్తకాలు అందజేశారు.విచ్చేసిన భక్తులకు అర్చకులు శ్రీనివాసరావు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ పూజలలో రావిఈశ్వర్, లంక బేబీసరోజినీ, తవఆదిలక్ష్మి, లంక పద్మశ్రీ , తవ్వ మోహిని, లింగమనేని సరిత, అరుణ, భవాని, నాగలక్ష్మి, లింగమనేని సుధా తదితర భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు ఉచిత బియ్యం పంపిణీ

-పోలిశెట్టి వెంకట్రావు - శైలజ దంపతుల సహకారంతో



**నందిగామ,సెప్టెంబరు 29 (వార్తాప్రభ) :** పోలిశెట్టి సుధాకర్ సంస్కరణార్థం మున్సిపల్ కార్మికులకు వారి కుటుంబ సభ్యులు మున్సిపల్ చైర్మన్ కృష్ణకుమారి, ప్రభుత్వ ఆసుపత్రి చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా ఉచితంగా బియ్యం పంపిణీ చేశారు. నందిగామ సమీపం నవాబుపేట గ్రామ వాస్తవ్యులు స్వర్గీయ పోలిశెట్టి సుధాకర్ ను స్మరించుకుంటూ వారి కుమారుడు పోలిశెట్టి వెంకట్రావు - శైలజ దంపతుల సహకారంతో ఆర్యవైశ్య సంఘం ప్రముఖుడు పారేపల్లి సాయిబాబు ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ కార్మికులకు ఒక్కొక్కరికి 10 కేజీలు చొప్పున సాంబ మసూరి బియ్యం ఉచిత పంపిణీ చేశారు.

# వైఎస్ఆర్సిపి డిజిటల్ బుక్ ఆవిష్కరణ



**తోట్లవల్లూరు,సెప్టెంబరు 29 (వార్తాప్రభ) :** వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కళ్ళం వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన తోట్లవల్లూరులో వైఎస్ఆర్సిపి నాయకులు సోమవారం డిజిటల్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ అన్యాయాన్ని గురైన పార్టీ కార్యకర్తలకు భవిష్యత్తులో అన్ని విధాల అండగా ఉంటామని తెలియజేశారు. జడ్పిటిసి సభ్యుడు జొన్నల రామ్మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీలు కళ్ళం శివారెడ్డి, మేల్లంపల్లి వెంకటేశ్వరరావు,పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చింతలపూడి గవాస్కర్ రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు చింత రాజా, నాయకులు మోర్ల రామచంద్రరావు, కిలారం శ్రీనివాసరావు, మర్రెడ్డి శేషిరెడ్డి, ఈడుపుగంటి రూబెన్, కిలారం రామకృష్ణ, సోలే నాగరాజు, ఈడుపుగంటి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# చేజర్లలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం



**చేజర్ల,సెప్టెంబరు 29 (వార్తాప్రభ) :** మండల కేంద్రంలో చేజర్ల గ్రామంలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి మాజీ ఎంపీపీ రావి పెంచల రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలకు అనేక రకాల వ్యాధుల నుండి విముక్తి కలిగేందుకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతు న్నదని దీనిని మహిళలు అందరూ ఉపయోగించుకుని జబ్బుల నుండి విముక్తి పొంది ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని అందులో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ చేజర్ల సెక్టార్ సూపర్వైజర్ ఎం.పద్మ చేజర్ల ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ షేక్ మెహతాబ్ అంశుధర్ మరియు ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు వేణుమాధవి జ్యోతి మౌనిక దేవి పాల్గొనడం జరిగినది.

# శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం పాలకవర్గం ప్రమాణ స్వీకారం



**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 29 (వార్తాప్రభ) :** దేవాలయాలకు వచ్చే భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. సోమవారం ఉదయం హనుమాన్ జంక్షన్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం నూతన కమిటీ చైర్మన్ గా వేమూరి శ్రీనివాసరావు కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇతోధికంగా కృషి చేస్తుందని చెప్పారు. ముందుగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ , ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, గన్నవరం నియోజకవర్గ జన సేన పార్టీ సమన్వయ కర్త చలమలశెట్టి రమేష్ బాబు అభయాంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, పావులూరి రామారావు , గారపాటి రామసీత , మేరు శ్రావణి, వడ్డి వాసవి దేవి, లావేటి శ్రీనివాసరావు, మరడాని రవి, విక్రమ్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు. అభయాంజనేయ స్వామి ని దర్శించుకున్న మంత్రి : మంత్రి కొలుసు పార్ధ సారధి సోమవారం మధ్యాహ్నం శ్రీ అభయాంజనేయ స్వామి ని దర్శించుకున్నారు. అర్చకులు పూర్ణ కుంబంతో స్వాగతం పలికారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మంత్రికి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు.

# సమ సమాజ నిర్మాణానికి నడుము బిగించిన మహోన్నతుడు గుర్రం జాషువా యాదవ్

-అఖిల భారత యాదవ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పుటూరి పేరయ్య యాదవ్



**గుంటూరు,సెప్టెంబరు 29 (వార్తాప్రభ) :** గుంటూరు మహానగరంలోని బృందావన్ గార్డెన్స్ ప్రాంతంలోని ఒక ప్రైవేటు భవనంలో సెప్టెంబర్ 28న నిర్వహించినటువంటి గుర్రం జాషువా జయంతి ఉత్సవాలను అఖిల భారత యాదవ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పుటూరి పేరయ్య యాదవ్ నిర్వహించారు. గుర్రం జాషువా రచనలతో యావత్తు తెలుగు రాష్ట్రంలోనే కాకుండా, అనేక ప్రాంతాల్లో అనేకమంది ఎంతో స్ఫూర్తి పొందారని, అటువంటి నవయుగ కవి మనకు ఉండడం యాదవ సామాజిక వర్గానికి ఎంతో గొప్ప విషయమని పేరయ్య యాదవ్ పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి యాదవ సామాజిక వర్గం, వారితో పాటు అట్టడుగు వర్గాల వారి అందరి యొక్క వెనుకబాటు తనాన్ని గుర్తించినటువంటి గుర్రం జాషువా యాదవ్ తండ్రి వీరయ్య యాదవ్ సుమారు 100 సంవత్సరాల క్రితమే కులాంతర వివాహానికి తెరలేపి ఒక మాదిగ సామాజిక వర్గానికి చెందినటువంటి మహిళను వివాహం చేసుకోవడం తద్వారా వారి కుమారుడు జాషువా అప్పటి సమాజంలోనే ఎన్నో ఇబ్బందులు పడడం, వాటన్నిటికీ ఎదురొడ్డి తన రచనల ద్వారా తనను వ్యతిరేకించిన వారందరి యొక్క అభిమానాన్ని చురగొని సమ సమాజ నిర్మాణానికి నడుం బిగించినటువంటి మహోన్నతుడు జాషువా యాదవ్ అని పేరయ్య యాదవ్ తెలియజేశారు. ప్రతి సంవత్సరం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్నటువంటి యాదవులు బీసీలు మరికొన్ని వర్గాల వారు అత్యంత ఉన్నతమైన రచనలు చేసినటువంటి గుర్రం జాషువా అభిమానులు వారి యొక్క వర్ధంతి కార్యక్రమాలతో పాటు జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తూ అన్ని వర్గాల వారికి అండగా నిలుస్తున్నారని ఆదర్శంగా ఉన్నారని తెలియజేశారు. గుర్రం జాషువా యాదవ్ గారి సేవలకు గుర్తింపుగా రెండు రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించే విధంగా ప్రత్యేక జీవో విడుదల చేయాలని రాష్ట్ర అధ్యక్షులు ఉప్పుటూరి పేరయ్య యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి పెద్దిబోయిన బాలయ్య యాదవ్, గుంటూరు జిల్లా అధ్యక్షులు తాళ్ల నాగరాజు, ఏటారి కిషోర్ కుమార్, శ్రీనివాస్ చక్రవర్తి, దానబోయిన శ్రీను, వెంకటేష్, తోలుసూరి శివ తదితరులు పాల్గొని జాషువా యాదవ్ కి నివాళులర్పించారు.

# యోగాను మన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలి..

-రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర





**విజయవాడ,సెప్టెంబరు 29 (వార్తాప్రభ) :** యోగాను మన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. విజయవాడ పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న 6వ జాతీయ జూనియర్, సీనియర్-సి యోగాసన ఛాంపియన్‌షిప్‌ను సోమవారం సందర్శించి విజేతలకు పతకాలు బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, జాతీయ స్థాయి యోగా పోటీలు విజయవాడలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. యోగాతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు. గత జూన్ నెలలో విశాఖలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో సుమారు 2.50 కోట్ల మంది పాల్గొని గిన్నిస్ రికార్డు సొంతం చేసుకున్నామన్నారు. ఒకేచోట 22వేల మంది గిరిజన విద్యార్థులు సూర్య నమస్కారాలు నిర్వహించి మరో గిన్నిస్ రికార్డు సాధించామన్నారు. యోగాను ప్రపంచవ్యాప్తం చేసిన ఘనత భారత ప్రధాని నరేంద్ర మోదీకే దక్కుతుందన్నారు. యోగా అనేది మన సంస్కృతి, మన వారసత్వ సంపదన్నారు. అమోఘమైన మన సంపదను కాపాడుకోవడంతో పాటు అభివృద్ధి సాధించాలన్నారు. ఇప్పటి వరకు ఒలింపిక్స్‌లో చైనా మాత్రమే అత్యధిక పతకాలు సాధిస్తుందని, యోగాను ఒలింపిక్స్‌లో ప్రవేశపెడితే భారత్‌కు తప్పకుండా పతకాలు వస్తాయని ఈ పోటీలను చూస్తే అర్థమవుతుందన్నారు. యోగాసన భారత్ ఆధ్వర్యంలో మరింత మందికి యోగాలో శిక్షణ అందించాలని మంత్రి రవీంద్ర ఆకాంక్షించారు. రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ సంఘం గౌరవాధ్యక్షుడు గొట్టిపాటి వెంకట రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో విశాఖలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకొని విజయవాడలో జాతీయ స్థాయి పోటీలు నిర్వహించడం శుభపరిణామమన్నారు. ఈ పోటీల ద్వారా అమరావతి ఖ్యాతి మరింత పెరిగిందన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు విచ్చేసి పోటీలను ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ సంఘం అధ్యక్షురాలు ఎ.రాధిక, ఉపాధ్యక్షుడు రాజశేఖరరెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.ప్రేమ్‌కుమార్, ఎన్టీఆర్ జిల్లా యోగాసన సంఘం అధ్యక్షుడు కొంగర సాయి, తదితరులు పాల్గొన్నారు.

**సీనియర్-సి విజేతల వివరాలు ఇవే..** హ్యాండ్ బ్యాలెన్స్ మహిళల వ్యక్తిగత విభాగంలో పి.ప్రసూన (ఆంధ్రప్రదేశ్), ఆష్మా దాస్ (పశ్చిమ బెంగాల్), పంపం దేవి (గోవా), పురుషుల వ్యక్తిగత విభాగంలో ఇంద్రజీత్ (ఏఐపీఎస్ సీబీ), వినాయక్ ఎం.కొంగి (కర్ణాటక), తన్మే అధికారి (ఉత్తరాఖండ్), బ్యాక్ బెండింగ్ మహిళల వ్యక్తిగత విభాగంలో అర్చన కవాటేకర్ (మహారాష్ట్ర), బిన్నీ కుమారి బాల (బీహార్), శీతల బైస్య (అస్సాం), పురుషుల వ్యక్తిగత విభాగంలో అయ్యంపిళ్ళై (తమిళనాడు), బీరేంద్రకుమార్ యాదవ్ (హరియాణ), రాహుల్ శాండోర్ (మహారాష్ట్ర)లు ఒక్కో విభాగంలో వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు.

# కృష్ణానదికి పోటెత్తిన వరద

● వరద ముంపులో పంట పొలాలు ● జలదిగ్బంధంలో లంక గ్రామాలు ● అన్నదాతల్లో సర్వత్రా ఆందోళన







**తోట్లవల్లూరు,సెప్టెంబరు 29 (వార్తాప్రభ) :** కృష్ణా నదికి వరద పోటెత్తింది. ఎగువ ప్రాంతాల్ని నుంచి వస్తున్న వరదనీటిని విజయవాడ ప్రకాశం బ్యారేజ్ నుంచి అధికారులు దిగువకు విడుదల చేస్తున్న విషయం విధితమే. దీంతో స్థానిక కృష్ణా నది పాయలు వరద నీటితో ఉప్పొంగుతున్నాయి. ఆదివారం రాత్రి వరకు ఒక మోస్తరుగా ఉన్న వరద సోమవారం సాయంత్రానికి అనూహ్యంగా పెరిగిపోయింది. సుమారు 7 లక్షల క్యూసెక్కుల పైగా వరద వీటిని సముద్రంలోకి విడుదల చేయటంతో లంకలన్ని వరద నీటిలో చిక్కుకున్నాయి. వరద తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం వస్తుండడంతో కర్కట వెంబడి గ్రామాల ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. లంక గ్రామాలను చుట్టుముట్టిన వరద: కృష్ణా నది గర్భంలోని లంక గ్రామాలను వరద నీరు చుట్టుముట్టింది. మండలంలోని తోడేళ్ల దిబ్బలంక, కాళింగ దిబ్బలంక, పాముల లంక, తుమ్మల పచ్చిక లంక, పిల్లి వానిలంక, పొట్టిదిబ్బలంక, కనిగిరి లంక,ములకలపల్లి లంక గ్రామాలలో సుమారు 3500 మంది జనాభా నివసిస్తున్నారు. వ్యవసాయమే ఆధారంగా ఆయా గ్రామాలలో ప్రజలు బతుకు పోరు సాగిస్తున్నారు. వరద ముప్పు ఏర్పడటంతో ఆయా లంకలన్నీ జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వరద తీవ్రత మరింత పెరిగితే ఆయా గ్రామాల ప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలకు అధికారులు తరలించాల్సి ఉంది. నీటి ముంపులో పంట పొలాలు: కృష్ణా నదిలో వరద తీవ్రత అనూహ్యంగా పెరగటంతో లంకల్లోని వేలాది ఎకరాలలో సాగవుతున్న వాణిజ్య పంటలన్నీ నీటి ముంపులో చిక్కుకున్నాయి. ఇప్పటికే దాదాపు 80% పైగా పంట పొలాలు వరద ముంపుకు గురయ్యాయి. ముఖ్యంగా లంకల్లో సాగవుతున్న కంద, చెరకు, అరటి, పసుపు, తమలపాకు, కూరగాయలు, పూలు, పళ్ళ తోటలు వరద తీవ్రతకు గురయ్యాయి. వ్యవసాయం ఆధారంగా జీవనం సాగిస్తున్న కరకట్ట వెంబడి గ్రామాల రైతులు, లంక గ్రామాల రైతులు లక్షలాది రూపాయలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి సాగు చేస్తున్న పంటలు వరద ముంపుకు గురవుతుండడంతో తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. నిన్నటి వరకు పచ్చగా కళకళ లాడిన పంట పొలాలు వరద ముంపు కారణంగా వెలవెలబోతున్నాయి. గత ఏడాది వచ్చిన వరద తోనే తీవ్రంగా నష్టపోయామని మళ్లీ వరద ఉధృతంగా వస్తుండడంతో ఏం చేయాలో పాలు పోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకుని సాయం చేయాలని కోరుతున్నారు. వరద ముప్పు నేపథ్యంలో లంక గ్రామాల ప్రజలు కరకట్టి వెంబడి గ్రామాల రైతులు కూలీలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ కుసుమ కుమారి, పమిడిముక్కల సిఐ చిట్టిబాబు, ఎస్ఐ అవినాష్ విజ్ఞప్తి చేస్తున్నారు.

# రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పథకాలు జోడుగుర్రాల్లా ముందుకు పరుగులు తీస్తున్నాయి

● పట్టణాలు ధీటుగా గ్రామాలు అభివృద్ధి. ● రాష్ట్రమంత్రి కొలుసు పార్థసారథి ...





**ఏలూరు/నూజివీడు,సెప్టెంబరు 29 (వార్తాప్రభ) :** నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామంలో సోమవారం గ్రామ ప్రజలు, కూటమి నాయకులతో కలసి రూ 20 లక్షలతో సిసి రహదారులను రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభించారు. గ్రామస్తులు టపాసులు పేల్చి, పూలమాలలు వేసి మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలు పరుగులు తీస్తున్నాయని, ప్రజా ఆశయాలు అనుగుణంగా ప్రజాపాలన విజయవంతంగా సాగుతుందన్నారు. గొల్లపల్లి గ్రామం అంటే నాకు ఎంతో ఇష్టమని గ్రామ అభివృద్ధికి, సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానన్నారు. మాట ఇచ్చిన ప్రకారం డిఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి, ప్రపంచ రికార్డు స్థాయిలో అపాయింట్మెంటు ఆర్డర్లు అందజేశామన్నారు. సామాజిక పింఛన్లు రూ 4 వేలు, దివ్యాంగులు పింఛన్లు రూ 6 వేలు, దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు రూ 10 వేలు, మంచానికే పరిమిత మైన వారికి రూ15 వేలు చొప్పున పెన్షన్లను అందించడం కూటమిప్రభుత్వంతోనే సాధ్యమని తెలిపారు. అన్నాక్యాంటీన్లలో రూ 15 రూపాయిలకే మూడు పుటలూ భోజనం అందజేయడం ద్వారా రాష్ట్రంలో ప్రతి రోజూ సుమారు 2.50 లక్షలకుపైగా పేదవారికి ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. రైతాంగానికి ఒక సంవత్సరానికి రూ 20 వేలు పెట్టుబడి సాయంగా మొదటి విడతలో రూ 7 వేలు అందచేశామని అన్నారు. కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అందజేయడం జరిగిందన్నారు. స్త్రీ శక్తి పేరిట మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేశామన్నారు. మత్స్య కారులకు రూ 20 వేలు అందజేశామని, ధీపం పథకం-2 ద్వారా ఉచితంగా మూడు సిలిండర్లు ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గుండె పరిరక్షణకు శ్రద్ధ వహించాలి :జిల్లా ఎస్పీ బిందు మాధవ్





**కాకినాడ,సెప్టెంబరు 29 (వార్తాప్రభ) :** ప్రతీ ఒక్కరు తమ గుండెను ఆరోగ్యంగా ఉంచుకుంటే ఎక్కువ కాలం జీవించవచ్చని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ పేర్కొన్నారు.ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా కాకినాడ అపోలో ఆసుపత్రి ఆధ్వర్యంలో అపోలో ఆసుపత్రి నుండి మసీద్ సెంటర్ వరకు వాక్ థాన్ ర్యాలీ నిర్వహించారు.. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. గుండె వైద్య నిపుణులు డాక్టర్ పి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు హృదయ ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు,హృదయ సంబంధిత వ్యాధుల నివారణకు, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు దోహదపడుతుందని అన్నారు.డాక్టర్ పి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది మృతికి దారితీసే ముఖ్యమైన కారణాల్లో హృదయ సంబంధిత వ్యాధులు ఒకటని, ఇటీవల కాలంలో చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరికి గుండెపోటు రావడం జరుగుతుందని, ప్రపంచంలో ప్రతి ఏడాదీ చాలా మంది హృదయ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు.ప్రతి ఒక్కరు బ్లడ్ ప్రెషర్, మధుమేహం , కొలెస్ట్రాలు లెవెల్స్ సాధారణ స్థాయిలో ఉండేలా చూసుకుంటే హృదయ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చన్నారు. గుండె ఆరోగ్యకరమైన స్థితిలో ఉంచడానికి ఆరోగ్యకరమైన జీవనశైలిని,ఆహార పద్ధతులు అవలంబించడం, ప్రతిరోజు తగిన వ్యాయామం చేయడం, సరైన నిద్ర, మానసిక ఆరోగ్యం ఉండేలా చూసుకోవడం ముఖ్యమన్నారు., ఒత్తిడికి లోనుకాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్డియాలజిస్టు డాక్టర్ ప్రశాంతి ,షారోన్ , అపోలో మార్కెటింగ్ మేనేజర్ అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ లైన్ లిల్లెమ్మ కు జాషువా పురస్కారం





**మైలవరం,సెప్టెంబరు 29 (వార్తాప్రభ) :** గుర్రం జాషువా 130వ జయంతి వేడుకలు సందర్భంగా మైలవరం మండలం గణపవరం గ్రామానికి చెందిన డాక్టర్ లైన్ ఎస్.లిల్లెమ్మ ను తెలుగు కళా రత్నాలు, సాంస్కృతిక సేవా సంస్థ ఆంధ్రప్రదేశ్ వారు గుర్రం జాషువా అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఆదివారం సాయంత్రం విజయవాడలో జరిగిన అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో లిల్లెమ్మ గుర్రం జాషువా అవార్డు అందుకున్నారు.సంస్థ సీఈవో డాక్టర్ యువి రత్నం సంస్థ జాతీయ అధ్యక్షురాలు ఉషారాణి అడిషనల్ సూపర్నెండెంట్ ఆఫ్ పోలీస్ చంద్రశేఖర్ చేతుల మీదుగా ఆమె ఈ అవార్డు అందుకున్నారు. గుర్రం జాషువా పురస్కారం అవార్డు అందజేసి, ఘనంగా సన్మానించిన సంస్థ వారికి లిల్లెమ్మ కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి వెండి మకర తోరణం



**పిఠాపురం,సెప్టెంబరు 29 (వార్తాప్రభ) :** పిఠాపురం పట్టణంలోని స్థానిక కోటగుమ్మం సెంటర్ వద్ద గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి, పట్టణానికి చెందిన చక్కా ఇందు శ్రీ వెండి మకర తోరణాన్ని సమర్పించారు. సుమారు రూ.లక్ష అరవై వేలు విలువగల వెండి మకర తోరణాన్ని ఆమె తల్లిదండ్రులు చక్కా సురేష్ గుప్తా, లక్ష్మీ ప్రసన్న సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తండ్రిగారైన చక్కా సుబ్రహ్మణ్యేశ్వర శ్రేష్ఠ ఆశీసులతో అమెరికాలో మంచి ఉద్యోగంలో స్థిరపడి వచ్చిన మొదటి సంపాదనలో కొంత భాగాన్ని తమ కుమార్తె అమ్మవారికి సమర్పించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దంగేటి సత్యనారాయణ మూర్తి,ఆర్య వైశ్య సంఘం కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు వెలగ వెంకట నగేష్, చక్కా కుటుంబం సభ్యులు,పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో ధూప, దీప, నైవేద్యాలు, భక్తులతో కలకలలాడాలి

● భక్తులకు స్వామి దర్శనాలు సులభతరం చేసి, సకల సౌకర్యాలు కల్పించాలి-రాష్ట్రమంత్రి కొలుసు పార్థసారథి ...



**ఏలూరు/నూజివీడు, సెప్టెంబరు 29 (వార్తాప్రభ) :** నూజివీడు మండలంలో గొల్లపల్లి గ్రామంలో సోమవారం శ్రీరఘునాథ స్వామి ఆలయ ధర్మకర్తల మండలి నూతన చైర్మన్ వరుగు నీలిమ, మరో పదిమంది సభ్యులు చేత రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ప్రమాణ స్వీకారం చేయించారు. ముందుగా ఆలయ నూతన ధర్మకర్త మండలి చైర్మన్, సభ్యులు, ఆలయ అర్చకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. శ్రీరఘునాథ స్వామి వారిని దర్శించుకుని మంత్రి ప్రత్యేక పూజలు జరిపారు. తీర్థప్రసాదాలను అందజేసి, స్వామి వారి ఫోటో జ్ఞాపకను అందించి, ఆలయ ప్రధాన అర్చకులు మంత్రికి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో ధూప, దీప, నైవేద్యాలు, భక్తులతో కలకలలాడాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఆలయం అభివృద్ధికి, సంస్కృతి సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. భక్తులు మనోభావాలకు అనుగుణంగా దైవదర్శనాలు, అన్ని సౌకర్యాలు కల్పించి, భక్తులు మన్ననలు పొందినప్పుడే పాలకవర్గంకు మంచి గుర్తింపు, రాష్ట్ర ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వివిధ శాఖల అధికారులు, దేవాలయ ఇవో నల్లూరి సతీష్ కుమార్, ఆలయ కమిటీ నూతన చైర్మన్, సభ్యులు, వారి కుటుంబ సభ్యులు, బంధు, మిత్రులు, కూటమి నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణమ్మ వరద ఉధృతితో భయం భయంగా తీరప్రాంతం!





**అవనిగడ్డ,సెప్టెంబరు 29 (వార్తాప్రభ) :** కృష్ణమ్మకు వరద పోటెత్తటంతో నదీ పరివాహక తీరప్రాంతం భయంగొల్పుతుంది.ప్రకాశం బ్యారేజి నుండి లక్షల క్యూసెక్కుల వరదనీరు దిగువకు విడుదల చేయడంతో పులిగడ్డ అక్విడెక్టు పై నుంచి వరద ప్రవాహం కొనసాగుతోంది. పరివాహక ప్రాంతంలోని పల్లపు ప్రాంతాలు,లంకలు,కరకట్ట దిగువున ఉన్న వాణిజ్య పంట తోటలు పూర్తిగా నీటి మునిగాయి.తీరప్రాంతంలోని పలు గ్రామాల్లో కొన్ని చోట్ల ఇళ్ళలోకి వరదనీరు చొచ్చుకొచ్చింది.అవనిగడ్డ మండలం ఎడ్లంక గ్రామంలో ఒక ఇళ్ళు కూలిపోయి ప్రవాహంలో కలిసిపోయింది.

**జిల్లా కలెక్టర్ పరిశీలన..** వరద పరిస్థితిని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ స్థానిక యంత్రాంగంతో కలిసి పరిశీలించారు.మోపిదేవి మండలం కె.కొత్తపాలెం ,బొబ్బర్లంక,పులిగడ్డ అక్విడెక్టు తదితర ప్రాంతాల్లో కలెక్టర్ స్వయంగా పరిశీలించి స్థానిక అధికారులకు పలు సూచనలు చేశారు. తహశీల్దార్ ఎం హరనాథ్ తదితరులు కలెక్టర్ ను అనుసరించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188